నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 8 ఫిబ్రవరి 2023

అభివృద్ధి పనులను పరిశీలించిన జెడ్పీ సీఈవో



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సిద్దిపేట జిల్లా జెడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపడుతున్న టాయిలెట్స్ కిచెన్ షెడ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. మార్కెట్ షెడ్ నిర్మాణం పనులను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి, ఈసీ పరశురాం, టి ఏ లు వెంకటమ్మ, కవిత, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మితో పేదకుటుంబాల్లో వెలుగులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

కల్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నదని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 133 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నరన్నారు. జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్, వైస్ చైర్మన్ అహిర్ పరశురాం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర చారి, పార్టీ మండలాధ్యక్షులు పరమేష్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రోగాలకూ ఆర్‌ఎంపీలే..



- ప్రథమ చికిత్స నుంచి గ్లూకోజ్ పెట్టడం వరకు నిబంధనల అతిక్రమణ
- వైద్యారోగ్య అధికారుల నిర్లక్ష్యమే కారణం
- ఆర్‌ఎంపీలు ప్రథమ చికత్స మాత్రమే చేయాలి : డీఎంఅండ్‌హెచ్‌ఓ

నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి పుల్కల్ మండలంలోని పల్లె జనానికి ఎలాంటి జబ్బులు వచ్చినా ఆర్‌ఎంపీలే దిక్కవుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా పని చేయకపోవడమే దీనికి ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. అందుబాటులో ఉండని ప్రభుత్వ వైద్యుల కంటే ఇంటి వద్దకు వచ్చి వైద్య సేవలు అందించే ఆర్‌ఎంపీలే వారి దృష్టిలో నయమనే భావన నెలకొన్నదనడంలో అతిశయోక్తి లేదు. ఉమ్మడి మండలంలోని చాలా గ్రామాలలో ఊరికి ఇద్దరు ఆర్‌ఎంపీ డాక్టర్లు ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇందులో చాలామట్టుకు వారికి వచ్చిన వైద్యాన్ని చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రథమ చికిత్స ఒక్కటే చేసి.. ఆసుపత్రికి సిఫార్సు చేయాలని ఉన్నప్పటికీ.. కొందరు ఆర్‌ఎంపీలు నిబంధనలను అతిక్రమిస్తున్నారు. మెడలో స్టేతస్కోప్ వేసుకొని చెయ్యి పట్టి నాడీ పరిశీలించి క్వాలిఫైడ్ వైద్యుల మాదిరిగా మందులు రాస్తున్నారు.

నిబంధనలు బేఖాతరు

ఆర్‌ఎంపీ వైద్యులు కేవలం ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయాలి. ఆ తర్వాత రోగిని సంబంధిత వైద్యుల వద్దకు సిఫారసు చేయాలని నిబంధనలు ఉన్నాయి. కొందరు ఆర్‌ఎంపీలు ఈ నిబంధనలను ఉల్లంఘించి పరిస్థితి ని బట్టి వైద్యం అందిస్తున్నారు. జ్వరం, నొప్పులకు ఇంజక్షన్లు వాడుతూ గ్లూకోస్ సైతం పెడుతున్నారు. మందు గోలీలు ఇవ్వడం, గాయాలపాలైన వారికి కట్లు కట్టి చికిత్సలు కూడా చేస్తున్నారు. దీంతో కొన్ని పరిస్థితుల్లో వైద్యం చేయి దాటడంతో మొదటికే మోసం వస్తున్నదని పలువురు నిపుణులు అంటున్నారు. రకరకాల పేర్లతో క్లినిక్‌లను ఏర్పాటు చేసి.. ఇష్టారీతిన వైద్యం చేస్తున్నా రని మండిపడుతున్నారు. నిబంధనలు ఉ ల్లంఘించిన వారిపై వైద్య ఆరోగ్యశాఖ తగి న చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఈ పాపం వైద్యులదే..

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు దాదాపు 50 నుంచి 60 శాతం మంది మండల కేంద్రాలకు పరిమితమవుతున్నారు. వైద్యులు స్థానికంగా ఉండాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ వారు ఉల్లంఘిస్తున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకు ఉండాల్సి ఉన్నప్పటికీ.. చాలామంది సమయాన్ని పట్టించుకోవడం లేదు. లంచ్ తర్వాత వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా చాలామంది వైద్యులు ప్రయివేటుగా క్లినిక్‌లు పెట్టుకుని సంపాదన కోసం పేద ప్రజల వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడుతున్నారు. పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జిల్లా కేంద్రానికి పరిమితం కావడంతో కూడా వీరి ప్రవర్తనలో మార్పు రాకపోవడానికి ప్రధాన కారణమని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై ఫోకస్ పెట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

'పొద్దుగాలటీ సంది సంటోడు గుక్కపట్టీ ఏడుస్తూనే ఉన్నాడు. ఒళ్లంతా కాలిపోతుంది. చేతిలో చిల్లిగవ్వలేదు. దావఖానాకు తీసుకెళ్లాలంటే మండలానికి పోవాలి. ఊర్లో ఉన్న ఆర్‌ఎంపీ సార్ వద్దకు వెళ్తే పైసా లేనిదే చేయి పట్టడు. ఊరులోకి వెళ్లి ఎవరి దగ్గరైనా అప్పుపుడుతుందో చూసిరా అయ్యా.. మన గ్రామంలో ఉన్న ఆర్‌ఎంపీ సార్ దగ్గరకు వెళ్లి.. పిల్లాడికి మందులు తీసుకొద్దాం. వాడిని అలా చూస్తూ ఉండలేకపోతున్నా'. ఇది సాధారణంగా ప్రతీ గ్రామంలో కొనసాగుతున్న చర్చ. పీహెచ్‌సీలో వైద్యులు ఉండకపోవడం.. మండల కేంద్రానికి వెళ్లాల్సి రావడంతో నేటికీ చాలా గ్రామాల ప్రజలు ఆర్‌ఎంపీలపైనే ఆధారపడుతున్నారు. కొందరు ప్రథమ చికిత్స చేసి.. ఆసుపత్రికి రిఫర్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం ఇషారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వచ్చిరాని వైద్యంతో మందులు రాస్తూ.. ప్రజల ప్రాణాల మీదికి తీసుకొస్తున్నారు.

అందుబాటులో ఉండాలి



ఉమ్మడి పుల్కల్ మండలంలో 11 సబ్ సెంటర్లున్నాయి. ప్రతీ సబ్ సెంటర్లో ఒక ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించొద్దు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తమ సెంటర్లలో ప్రజలకు అందుబాటులో ఉండి.. వైద్య సేవలు అందించాలి. ప్రతిరోజు మేం రెండు నుంచి మూడు సబ్ సెంటర్లను విజిట్ చేస్తున్నాం. గ్రామీణ ప్రజలు ఆర్‌ఎంపీల వద్దకు వెళ్లకుండా నేరుగా ప్రభుత్వ వైద్యశాలల్లోనే మెరుగైన వైద్యం పొందాలి.

– దాసరి సాయికిరణ్, పుల్కల్ వైద్యాధికారి

నిర్లక్ష్యం వహించొద్దు



వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. ఒకవైపు ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తుంటే.. సిబ్బంది ఇలా నిర్లక్ష్యం చే యడం సరికాదు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా స మయపాలన పాటించాలి. నిబంధనలు అతిక్ర మిస్తే విధుల నుంచి తొలగిస్తాం. ఆర్‌ఎంపీలు ప్ర థమ చికిత్స మాత్రమే చేయాలి. వచ్చిరాని వైద్యం చేసి అమాయక ప్రజల ప్రాణాల మీదికి తీసుకురా వొద్దు. తెలిసి తెలియకుండా మందులు రాస్తే.. వా టితో కొత్త రోగాలు వచ్చే ప్రమాదముంది. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలి.

– గాయత్రీ దేవి, డీఎంహెచ్ఓ

రేపు ప్రతిభా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 9న స్థానిక ప్రతిభా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మ్యాజిక్ బస్ డాట్ కామ్ ప్రతినిధులు తిరుపతి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో విప్రో, కాగ్నిజెంట్, టెక్ మహీంద్రా, సిసియి లాంటి ఐటీ కంపెనీలు, హెచ్ డి ఎ ఫ్ సి, ఐసిఐసిఐ, యాక్సిస్ బ్యాంక్ లలో జాబ్ మేళాకి వస్తున్నాయని తెలిపారు. ప్రతిభా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 2019 నుంచి డిగ్రీ పూర్తయిన వారు, ఈ సంవత్సరం డిగ్రీ పూర్తి కాబోతున్నవారు కూడా ఈ ఉద్యోగానికి అర్హులే అని తెలిపారు. సిద్దిపేట, పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఐసీఐసీఐ జాబ్ మేళా



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం విజేత డిగ్రీ కళాశాలలో ది టైం ప్రో వారి సహకారంతో శాశ్వత ప్రతిపాదికన ఐసీఐసీఐ బ్యాంకులలో నెలకు రూ.20 వేలపైన జీతం అందుకునే చివరి అవకాశం కల్పించారు. సోమవారం ఐసీఐసీఐ బ్యాంకు అధికారులు విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్సిపాల్ చిన్న రాములు మాట్లాడుతూ ఇంటర్వ్యూలో 7 మంది క్వాలిఫై అయినట్టు తెలిపారు. పెద్ద ఐటి కంపెనీలు కూడా ముందుకు రావాలని కోరారు.

కొత్తపేటలో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ నిమ్మ వెంకట్రాం రెడ్డి సహకారంతో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి బాలేశం గౌడ్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 22 నల్ల పశువులకు, 11 తెల్ల పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేశారు. కార్యక్రమంలో మండల వైద్య అధికారి శ్వేతా ఎంపీటీసీ వాజిదా అయూబ్ మరియు వార్డ్ మెంబర్స్ గ్రామస్తులు సిబ్బంది విఏ శ్రీను, ఓఎస్ హరిప్రసాద్, గోపాలమిత్ర లు యాదయ్య , స్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో వారం క్రితం మరణించిన సాయవ్వ కుటుంబానికి శ్రీరామ ఫ్లెక్స్ ప్రింటింగ్ యజమాని వెంకట్ గౌడ్ 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. మంగళవారం సాయమ్మ కొడుకు బాలకృష్ణను ఓదార్చి తన వంతు సాయం అందించారు. బాధిత కుటుంబాలకు ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థ ముందు ఉంటుందన్నారు. నిర్వాహకులు శివకుమార్, వెంకట్ ముదిరాజ్ పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి ఫ్రెండ్స్ యూత్ ఆర్థిక చేయూత



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన పేద యువతి వివాహానికి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక చేయూతనిచ్చి కొండంత అండగా నిలిచారు. మంగళవారం ఇదే వార్డుకు చెందిన లకడబోయిన భారతీ యాదగిరి దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు బుస ప్రవీణ్ కుమార్ రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులను పలువురు అభినందించారు.కూరపాటి సంతోష్ కుమార్,దారం మధు,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజన్న,ఆర్పీ శ్యామల,అలుగుల శివ,గొడుగు శివ కుమార్ పలువురున్నారు.

స్పౌజ్ బదిలీలు చేపట్టాలి

నవతెలంగాణ- గజ్వేల్



317జీవోలో వేరు వేరు జిల్లాలకు కేటాయించిన భార్యా భర్తలను ఒకే జిల్లాకు కేటాయించాలని టీటీఎఫ్ నాయకులు నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల వివిధ జిల్లాలకు 615 స్పౌజ్ బదిలీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. పరపతి బదిలీ, దొడ్డిదారి బదిలీలు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. స్పౌజ్ ఫోరమ్ నాయకులు అన్నవెల్లి మల్లికార్జున్, తాళ్ల నాగరాజు, దార ప్రభాకర్, దామోదర్, రాజాసింహ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి





నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పాతుకుల లీలాదేవి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు కోరారు. మంగళవారం మండలంలోని వెంకటరావుపేటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, డాక్టర్ రాధాకృష్ణ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఉప సర్పంచ్ బండకాడి గణేష్ గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు బండారు స్వామిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగాళ్ల పర్శరాములు, కార్యదర్శి నర్సింగరావు, సుధ, వార్డు సభ్యులు కుర్మ లింగం,సూపర్ వైజర్ శ్యామల,హెల్త్ అసిస్టెంట్ నక్క రాములు, ఏఎన్ఎం లక్ష్మితో అంగన్వాడీ టీచర్లు వీణ, స్వప్న, జ్యోతి, ఆశా కార్యకర్తలు శారదా, సునంద, వినోద, భాగ్యలక్ష్మి,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మద్దూరు: మండలంలోని ధర్మారం, వంగపల్లి గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా జెడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు గురి కాకుండా చూసుకోవాలని ఆయన



అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు ఉట్ల రవీందర్ రెడ్డి, గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎంపీఓ కాజా మొయినుద్దీన్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు

నవ తెలంగాణ-మద్దూరు: మండలంలోని ధర్మారం గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సర్పంచ్ ఉట్ల రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా పేరు నిలబెట్టాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలై జిల్లా పేరు నిలబెట్టాలని స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం అన్నారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు బీహార్ రాష్టం పాట్నాలో జరిగే జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ జట్టు క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తున్న మంత్రి హరీష్ రావుకు మంచి పేరు తేవాలన్నారు. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ జిల్లా నుంచి పదిమంది బాలురు, ముగ్గురు బాలికలు జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. కోచ్ గా నిషాంక్ గౌడ్ , మేనేజర్‌గా స్వామి వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి



మాట్లాడుతూ అథ్లెటిక్స్ క్రీడల్లో రాణించినవారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. క్రీడా దుస్తుల దాత మెరీడియన్ పాఠశాల డైరెక్టర్ దేవేందర్ రెడ్డిని అథ్లెటిక్స్ సంఘం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం బాధ్యులు ఉప్పలయ్య, కృష్ణ కుమార్, మహేష్, కరుణ రెడ్డి, లీలా ఆనంద్, సాయి కృష్ణ, వినోద్, నరేష్, వెంకట్ రెడ్డి, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

బడిపంతులు పని విధానానికి అందరూ ఫిదా



నవ తెలంగాణ-మిరుదొడ్డి

సర్కార్ బడులలో తమ పిల్లలను చదివించడానికి సుముఖత చూపని నేటి రోజుల్లో బడిపంతులు అంకితభావానికి అందరూ ఫిదా అవుతున్నారు. ఉపాధ్యాయుడు పని విధానాన్ని చూసిన ప్రజలు ప్రైవేటు పాఠశాలకు పంపించడానికి నై అంటున్నారు. సర్కారు బడిలోకి పంపించడానికి సై అంటున్నారు. మిరుదొడ్డి మండలం కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాలకు ఐదు నిమిషాల ముందు రావడానికి ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతుంటారు. ప్రతిరోజు ఉదయం 8 గంటలకే పాఠశాలలకు వచ్చి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహిస్తూ బోధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడీ బడిపంతులు కృష్ణమూర్తి. ట్యూషన్ ఫీజు తీసుకుంటున్నాడేమో... అందుకే ముందు వస్తున్నాడనుకుంటే పొరపాటే. విద్యార్థులను తన పిల్లలుగా భావించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థులకు వందకుపైగా పద్యాలను బోధించి శభాష్ అనిపించుకున్నారు. పాఠశాలలోని ఏ విద్యార్థిని అడిగిన 40 నుంచి 50కిపైగా పద్యాలను అనర్గళంగా చెబుతున్నారు. అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులుంటే ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు కూడా తమ పిల్లలను ఇలాంటి సర్కారు బడిలోకి పంపడానికి సుముఖత చూపుతారనడంలో అతిశయోక్తి లేదు. ఎన్ని ఇబ్బందులున్నా ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే బడికి వస్తేనే తనకు సంతోషంగా ఉంటుందని చెప్పడం కృష్ణమూర్తి స్పెషల్. ఇలాంటి ఉపాధ్యాయులు ప్రతి చోట ఉండాలని కోరుకుందాం.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించండి



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం గుమ్మడిదల మండలంలోని అన్ని హై స్కూల్స్‌ని టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా నాయకులు సందర్శించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరీలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్ధిని ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. కాగా ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు- పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జీవో 317లో స్థానికత కోల్పోయి ఇతర జిల్లాలకు పంపబడిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని కోరారు. భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు ఇవ్వాల న్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, కార్యదర్శులు ఎం. అమరేశ్వరి, జీ. వైశాలి, కే.కష్ణమూర్తి నాయకులు వినోద్, కష్ణమూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భూంపల్లి విద్యార్థి

నవ తెలంగాణ మిరుదొడ్డి



ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. హైజంప్ అండర్ 14 విభాగంలో అక్బర్‌పేట, భూంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి బోయిని నందు ఈ పోటీల్లో పాల్గొనడానికి ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనడానికి ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్. పిఈటి వెంకటరెడ్డి. ఉపాధ్యాయులు దయాసాగర రెడ్డి. భూపాల్ .శ్రీనివాస్ గౌడ్. రవి శేఖర్. వినయ్. తదితరులు అభినందించారు.

సబ్బండావర్గాలకు ఆమోదమైన బడ్జెట్



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24వ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సబ్బండావర్గాలకు న్యాయం చేకూరేలా ఉందని నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం నంగునూరు మండలంలోని పాలమాకుల పీఏసీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా బడ్జెట్ ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు నంగునూరు మండల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ పంగ కుమార్, ఎంపీటీసీ బెదురు తిరుపతి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, మాజీ జడ్పీటీసీ దువ్వల మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి,రంగు రాజు గౌడ్, వుల్లి మల్లయ్య పాల్గొన్నారు.



అంకెల గారడీ మాత్రమే

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమే అని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం 7వ రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర దుబ్బాక ఆత్మగౌరవ పాదయాత్ర లో భాగంగా జప్తిలింగారెడ్డిపల్లి, బంజెరుపల్లి, లింగపూర్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి చేసే నాయకుడు కరువయ్యాడనాప్తురు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పనులు తప్ప మరొకటి లేదని తెలిపారు. ఈ విషయంపై మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని మళ్లీ మన ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో ముందుకు సాగుతానని అన్నారు. అందరికి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. కార్యకర్తల జోలికి ఎవరూ వచ్చిన సహించే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తలు అందరూ మనోధైర్యంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



రోడ్డు ప్రమాదానికి గురైన బీఆర్ఎస్ నాయకుడిని ఎమ్మెల్యే మాణిక్ రావు మంగళవారం పరామర్శించారు. జహీరాబాద్ పట్టణంలోని 65వ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం న్యాల్కల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర్ కారు ప్రమాదవశాతుత అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో భాస్కర్‌కు తీవ్ర గాయాలు కాగా.. జహీరాబాద్ పట్టణంలోని బాలాజీ హాస్పిటల్‌కు తరలించారు. దీంతో ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి భాస్కర్ పరిస్థితిని అడిగి తెల్సుకున్నారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్‌కు సూచించారు. సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ న్యాల్‌కల్ మండలాధ్యక్షులు రవీందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కల్హేర్



సిర్గాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లిళ్లు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి పథకాలను తీసుకువచ్చారన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ఆడపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీలు జార మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ దప్పు రత్నం, ఎంపీడీవో సుజాత, సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, పార్టీ మండలాధ్యక్షుడు సంజీవరావు పాటిల్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట మున్సిపల్ చైర్మెన్‌పై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున కలెక్టర్ కార్యాలయంలో కౌన్సిలర్లు సంతకాలతో కూడిన కాపీని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నూతన చైర్మెన్ అభ్యర్థి వఝ మహేశ్వరి మాట్లాడుతూ.. తెలంగాణ మున్సిపల్ 2019 చట్టం ప్రకారం మూడేండ్ల కాల పరిమితి ముగిసినందున ఈరోజు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలందరినీ సమానంగా చూస్తున్నదన్నారు. తనకు సహకరిస్తున్న మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ.. ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు.

శివాజీ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని పెద్దమ్మ గూడెం చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణకు పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈనెల 12న ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరుతున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నేత, స్థానిక ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ అంతి రెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం వారు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఆహ్వాన పత్రాన్ని స్థానికులతో కలిసి అందించారు. జిన్నారం వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్ గౌడ్, మహేష్ యాదవ్, ఛత్రపతి యూత్ అధ్యక్షులు గుర్రాల సత్యనారాయణ యాదవ్, సలహాదారులు దుబ్బాక మహేష్ యాదవ్, యూత్ సభ్యులు జి. శ్రీనివాస్ యాదవ్, ఎస్.మహేష్ యాదవ్, నాయకులువై.మల్లేష్ యాదవ్, వై.మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

సంగారెడ్డిలో రేపు జాబ్ మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో రేపు(గురుఆరం) జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి రాధిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 200 ఉద్యోగాల కోసం నేటి ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. శుభ గృహ ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 50 పోస్టులు , హెూమ్ కేర్ నర్సింగ్ అసిస్టెంట్ 40, హెూమ్ కేర్ నర్స్ 10, క్రిటికల్ హెూమ్ కేర్ నర్స్ 25, క్యూ ఏ కెమిస్ట్ 75 పోస్టు హెూమ్ హెల్త్ కేర్ సర్వీసెస్‌లో పోస్టులు ఉన్నాయన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 ఏండ్ల లోపు ఉండాలని, విద్యార్హతలు ఎస్ఎస్‌సి మరియు ఆపైన, బీఎస్సీ నర్సింగ్ హెూమ్, ఇంటర్మీడియట్ బైపిసి, ఏఎన్ఎం/జి ఎస్ ఎం/ఎం సి హెచ్, బీఎస్సీ (కెమిస్ట్), ఎం ఎస్ సి (కెమిస్ట్) ఉత్తీర్ణులు గలవారు అర్హులన్నారు. ఎంపికైన వారికి జీతం రూ.12000 - 24,000వరకు ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010 లో సంప్రదించవచ్చన్నారు.

పొదల్లో పసికందు..



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఓ పసికందును గుర్తు తెలియని వ్యక్తులు పొదల్లో పడేసిన వెళ్లిన అమానవీయ ఘటన న్యాల్కల్ మండల పరిధిలోని రుక్మాపూర్‌లో మంగళ వారం జరిగింది. పొదల్లో పసికందును గుర్తించిన సర్పంచ్ నరసింహారెడ్డి, ఆశా వర్కర్ సంగీత వెంటనే హద్నూర్ పోలీసులకు, ప్రభుత్వాస్పత్రికి సమాచారం అందించారు. పసిపాప క్షేమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం జహీరా బాద్ ఆసుపత్రికి తరలించారు. కాగా ఎస్సై వినయ్‌కుమార్ ఆసుపత్రికి వెళ్లి.. పాపను చూశారు. అసుపత్రిలోనే ఐసీడీఎస్ సీడీపీఓ సునీతకు పాపను చేరవేశారు. ఆశా వర్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

కల్వర్టు పై నుంచి జారిపడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మునిపల్లి

మద్యం మత్తులో కల్వర్టు పైనుంచి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మునిపల్లి మండలం కంకోల్ నుండి కప్పాడ్ వెళ్లే రోడ్డు మార్గంలో మేళసంఘం గ్రామం వద్ద మంగళవారం జరిగింది. మునిపల్లి ఎస్సై చల్లా రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎన్నెపల్లి సిద్దయ్య మేళాసంఘం గ్రామ శివారులోని నిర్మాణంలో ఉన్న ఒక పరిశ్రమ వద్ద కాపలాదారుడిగా పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం కంకోలు గ్రామానికి వ్యక్తిగత పనిపై వెళ్లిన ఆయన మేళసంఘం వద్ద కల్వర్టు పై మద్యం మత్తులో నిద్రిస్తూ ప్రమాదవశాత్తు కిందికి జారిపడడంతో ముఖానికి గాయాలై మరణించాడు. మృతుని భార్య సక్కుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

జూకల్ అటవీ ప్రాంతాన్ని సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-నారాయణఖేడ్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక శ్రీ గాయత్రి ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు నారాయణఖేడ్ సమీపంలోని జూకల్ అటవీ ప్రాంతాన్ని ఖేడ్ ఫారెస్ట్ అధికారి సీఐ చంద్రశేఖర్, వారి సిబ్బంది అధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేటి సమాజంలో విద్యార్థులు మొక్కలు, వాటి ఔషాద గుణాల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. చెట్లు జీవ కోటికి ఆక్సీజన్ అందిస్తున్నయని.. ప్రతీ విద్యార్థి చెట్లు నాటడాన్ని జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. తదనంతరం విద్యార్థులకు స్నాక్స్ అందించారు. స్వామీ నారాయణఖేడ్ సెక్షన్ ఆఫీసర్, దన్సింగ్ కల్హేర్ సెక్షన్ ఆఫీసర్, రాములు నాయక్, సిర్గాపూర్ సెక్షన్ ఆఫీసర్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ లత పాఠశాల సిబ్బంది రవి, విజయ్ పల్, విజయ్ కుమారి పిఈటి అబ్దుల్ సాజిద్ పాల్గొన్నారు.

డీసీసీబీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పుల్కల్

డీసీసీబీ బ్యాంకు సేవలను రైతులకు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు మేనేజర్ జి.శ్రీలత రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం కళాజాత ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాబార్డ్ వారి సౌజన్యంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పుల్కల్ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకు ఇస్తున్న రుణాలపై కళాజాత నిర్వహించారన్నారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులకు చేరుతున్న ప్రయోజనాలు ఆటాపాట రూపంలో వివరించామన్నారు. దీర్ఘకాలిక, మధ్య కాలిక, విదేశీ విద్య రుణాలు, వాహన రుణాలు, మహిళా సంఘాలకు రుణాలు తక్కువ వడ్డీకి సకాలంలో అందజేస్తున్నామన్నారు. బ్యాంకు నుంచి తీసుకున్నా పలురకాల రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. అంతేకాకుండా సహకార బ్యాంకుల్లో కూడా యూపీఐ, పేటియం, గూగుల్ ప్లే, ఫోన్ పే, నేఫ్ట్, ఆర్టిజీఎస్, ఏటీఎం లాంటి సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇన్ని వసతులు కల్పించిన తమ బ్యాంకు ద్వారా రైతులు తక్కువ వడ్డీకి రుణాలు తీసుకొని అధిక లాభాలు పొందాలన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ మురళీకృష్ణ, పుల్కల్ గ్రామ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, ఎఫ్ఎల్‌సి బుచ్చయ్య, గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి, పీఏసీఎస్ సీఈఓలు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కేతకి బ్రహ్మోత్సవాలు పకడ్బందీగా జరగాలి

- వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష
- భక్తులకు అసౌకర్యాలు కలిగితే అధికారులపై వేటు తప్పదని హెచ్చరిక





నవతెలంగాణ-ఝరాసంగం

సంగారెడ్డి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 17,18,19,20 తేదీల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. కాగా ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేసి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఆయన వివిధ శాఖల అధికారులతో దేవాలయ ఆవరణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ముందుగా దేవాలయంలోని గర్భాలయంలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి జిల్లా కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులతో సమావేశ మయ్యారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఆవరణం, లోపల, బయట, ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, నుండి వచ్చే భక్తుల కోసం ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ కింద ఉన్నటువంటి రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ప్రత్యేకమైన స్నానపు గదులతో పాటు మొబైల్ టాయిలెట్స్, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలతో పాటు గ్రామంలో ఉన్నటువంటి కిరాణం షాపులో ప్రత్యేకంగా చెత్తబుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. 160 మంది పారిశుద్ధ్య కార్మికులతో మూడు షిఫ్టులుగా ఏర్పాటు చేసి ఆలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. జహీరాబాద్, నారాయణఖేడ్, బీదర్, నుండి ప్రత్యేక బస్సులు నడపాలని ముఖ్యంగా భక్తులకు అనుగుణంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా జాగ్రత్త వహించాలని విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. జాతరలో ఏర్పాటయ్యే షాపులలో కల్తీ ఆహారం లేకుండా తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో అవసరమున్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలని డిఎస్పి ని ఆదేశించారు. జాతరలో ప్రభుత్వ పథకాలను అన్ని శాఖల వారీగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పౌర సంబంధాల శాఖతో భక్తి సినిమాలు, సంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించాలని ఆదేశించారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాల విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆలయంలో ఉన్న అమృత గుండాన్ని ఎప్పటికప్పుడు సురక్షితమైన నీటితో ఉంచాలన్నారు. జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్ ఎల్లయ్య, జహీరాబాద్ ఆర్టీవో రమేష్ బాబు, డీఎస్పీ రఘు, తహశీల్దార్ శ్రీనివాస్, ఆలయ ఈవో, శశిధర్, ఎంపీడవో సుజాత, ఝరాసంగం రాయికోడ్, ఎస్సైలు రాజేందర్ రెడ్డి, ఏడుకొండలు, ఎంపీటీసీలు రజిని ప్రియ, విజేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జగదీశ్వర్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు.

ట్రైడెంట్ పరిశ్రమ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ అధికారులతో ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్‌లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిశ్రమకు రైతులు అందించిన చెరుకు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. ఇప్పటివరకు చెల్లించిన బిల్లుల తోపాటు పెండింగ్ బిల్లులను కూడా చెల్లించాలన్నారు. రాబోయే సీజన్ వరకు పరిశ్రమలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని పరిశ్రమను సకాలంలో ప్రారంభమయ్యేటట్లు చూడాలన్నారు. అంతే కాకుండా చెరుకు కటింగ్ కొరకు కూలీలను, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాటును పరిశ్రమ వారే చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, జిల్లా చక్కెర అభివృద్ధి సంస్థ కమిషనర్ రాజశేకర్, ట్రైడెంట్ చక్కర పరిశ్రమ అధికారి సత్యనారాయణ నాయకులు విజేందర్‌రెడ్డి, బాబా తదితరులు ఉన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్



- 21 తులాల బంగారం, వెండి రికవరీ
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవీంద్ర రెడ్డి

నవతెలంగాణ-కంది

అద్దెకు ఉన్న ఇంటినే టార్గెట్ చేసి.. యజమాని ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగుల గొట్టి 21 తులాల బంగారు, వెండి ఆభరణాలు దొంగలించి తన సొంత రాష్ట్రమైన జార్ఖండ్‌కు పారిపోయిన ఓ అంతరాష్ట్ర దొంగను సంగారెడ్డి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. అంతేకాకుండా 21 తులాల బంగారం, వెండిని రికవరీ చేశారు. డీఎస్పీ రవీంద్రారెడ్డి మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పోతిరెడ్డిపల్లి విద్యానగర్ కాలనీలోని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో రిటైర్డ్ ఉద్యోగి అనసూయ ఇంట్లో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మహబూబ్ అన్సారి(38) అద్దెకు ఉంటున్నాడు. అయితే గత నెల 14నుంచి 16వ తేదీల్లో సంక్రాంతి పండగ సందర్భంగా అనసూయ జోగిపేటలోని తన తల్లిగారి ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో ఆ ఇంటి తాళాన్ని పగుల గొట్టి 21తులాల బంగారు, వెండి ఆభరణాలను మహబూబ్ అన్సారీ దొంగలించి.. తన సొంత రాష్ట్రమైన జార్ఖండ్‌కు పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు రూరల్ సీఐ శివలింగం ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. ఓ ప్రత్యేక టీంలో జార్ఖండ్ వెళ్లి అతికష్టం మీద నిందితుడిని అరెస్టు చేసి పట్టుకొచ్చారు. అంతేకాకుండా రూ.12 లక్షలు విలువ చేసే 21 తులాల బంగారు, వెండి ఆభరణాలను కూడా రికవరీ చేశారు. నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఏఎస్సై కృష్ణ, కానిస్టేబుళ్లు పర్వేజ్ అహ్మద్, ముక్తారంలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించి.. వారికి నగదు రివార్డును అందజేశారు. అలాగే ఈ కేసులో తీవ్రంగా శ్రమించిన సిబ్బందికి రివార్డు కోసం ఎస్పీకి, ఐజికి సిఫార్సు చేస్తున్నట్టు డీఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో సీఐ శివలింగం, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్సులో ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

ఫైనల్ కుస్తీకి మహారాష్ట్ర పూణే గెలుపు



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ గ్రామంలో పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన కుస్తీ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర పైల్వాన్లు కుస్తీ పోటీల్లో పోటీపడ్డారు. మొదటి సారిగా కుస్తీ పోటీల్లో మహిళలు తలపడ్డారు. ఈ పోటీలకు వివిధ మండలాల, గ్రామాల ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో వచ్చి పోటీలను కేరింతలతో హుషారెత్తించారు. కుస్తీ పోటీల్లో 39 మంది మల్లయోధులు తలపడ్డారు. ఫైనల్ కుస్తీలో కర్ణాటక- మహారాష్ట్ర పోటీ పడగా.. మహా రాష్ట్ర పూణే వాసి ప్రసాద్ షిండే విజయం సాధిం చారు. గెలిచిన వారికి మండల బీఆర్ఎస్ నాయకుడు ముంగి సయ్యద్ షకీల్ రూ.16,151 నగదు బహుమతి అందజేశారు. అలాగ జెడ్పీటీసీ 10 తులాల, సర్పంచ్, ఎంపీటీసీ, 5 తులాల వెండి కడియాలను పైల్వాన్‌లకు హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ తనయుడు శివ స్వామి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్, ముంగి సయ్యద్ షకీల్, సత్యనారాయణ, ఈసాం పటేల్, భద్రు స్వామి, సంజీవ్‌కుమార్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

గీతమ్ ఆర్ ప్రోగ్రామింగ్, పైథాన్ పై కార్యశాల

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం కెరీర్ గైడెన్స్ (జీసీ జీసీ) ఆధ్వర్యంలో ఈనెల 10న 'ఆర్ ప్రోగ్రామింగ్ అండ్ పైథాన్'పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించనున్నట్టు కార్యక్రమ సమన్వయకర్త రవితేజ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని కంప్యూ టర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో పాల్గొనేవారికి, అందు బాటులో ఉన్న టూల్స్ ప్రాజెక్టును రూపొందించడం, మెషీన్ లెర్నింగ్‌పై విశ్లేషణలు తయారు చేయడం, డాక్టర్‌ను సృష్టించడం వంటి వాటిపై అవగాహన ఏర్పడుతుందన్నారు. హైదరాబాదులోని ఫిషన్ ల్యాబ్స్ సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ పి.అంజనా నారాయణ ఈ కార్యశాలలో శిక్షకురాలిగా పాల్గొంటారన్నారు. ఈ ఒకరోజు వర్క్ షాప్‌కు తొలుత వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం పద్ధతిలో, కేవలం 60 మంది విద్యార్థులు మాత్రమే పాల్గొనే వీలు కల్పిస్తున్నామన్నారు. దీనిని విజయవంతంగా పూర్తిచేసిన వారికి ఈ-సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్టు రవితేజ వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతారా మయ్య, జీసీజీసీ డైరెక్టర్ డాక్టర్ నాతి వేణుకుమార్, సంచాలకుడు డాక్టర్ రోజీనా మాథ్యూ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ యోగ్యతాభివృద్ధి విభాగాధిపతి ప్రొఫె సర్ ఎస్.ఫణికుమార్ పర్యవేక్షణలో దీనిని నిర్వహి స్తున్నామన్నారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని బీ-713 ఏఐ/ఎంఎల్ ల్యాబ్ లో ఈ కార్యశాల నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న విద్యార్థులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాల కోసం మరో సమన్వయకర్త డి.శ్రీనివాస్ 9948546893/95428 95896ని సంప్రదించాలని సూచించారు.

త్వరలోనే మండల కేంద్రంగా తడ్కల్

నవతెలంగాణ-కంగ్టి



తడ్కల్‌ను త్వరలోనే మండల కేంద్రంగా ప్రకటిస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కంగ్టిలో మంగళవారం చేపట్టిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాటాడారు. తడ్కల్ మండల ఏర్పాటు కోసం మంత్రి హరీశ్‌రావుకు అనేకసార్లు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశామని.. వారి చొరవతో త్వరలోనే తడ్కల్ మండల కేంద్రంగా ఏర్పాటు కాబోతుందన్నారు. కొంతమంది ఈ మండల ఏర్పాటుకు అనేక అడ్డంకులు సృష్టించారని.. అయినప్పటికీ ఆ ప్రయత్నం ఆపలేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. యాభై సంవత్సర పాలనలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అలాగే పక్కనున్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం లేదని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ జుబర్, ఆర్ఐ లక్ష్మణ్, జెడ్పీటీసీ కోట అంజనేయులు, ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏస్గి గంగారాం, కోఆప్షన్ మెంబర్ ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పాఠశాలలో శ్రమదానం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ప్రముఖ సంఘ సేవకుడు, సామాజికవేత్త, మానవతావాది, బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన సొంత నిధులతో మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శ్రమదానం నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో ఎక్కడ బడితే అక్కడ చెత్త మరియు మైదానం నిండా పెద్ద పెద్ద బండరాళ్లు ఉండడంతో పాఠశాలలో ఆటలు ఆడడానికి ఇబ్బందిగా ఉందని.. అలాగే సాయంత్రం సమయంలో ఆకతాయిలు కొంతమంది పాఠశాల మైదానంలో మద్యం సేవిస్తూ ఎక్కడ బడితే అక్కడ మద్యం సీసాలు పాడవేస్తున్నారని విద్యార్థులు వాపోయారు. ఈ విషయంపై స్పందించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణరెడ్డి.. పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితిని చూసి చలించి పోయారు. పాఠశాల ఆవరణంలో వున్న చిన్న చిన్న రాళ్లను మరియు చెత్తను స్వంత నిధులతో తొలిగించారు. ఆనంద్ కృష్ణరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు చేయాల్సిన పనులు తాము చేయిస్తుంటే.. పనులు చేయాల్సిన అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపల్ పరిధిలో అడ్డగోలుగా ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని, మున్సిపల్ పరిధిలో వున్న పాఠశాలలను మాత్రం పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుచుకొని పాఠశాలలో పెద్ద పెద్ద బండరాళ్లు తొలగించాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పాఠశాల దగ్గర చెత్తను తీయడానికి ఒక మనిషిని మరియు సెక్యూరిటీని ఏర్పాటు చేయాలన్నారు.

రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేనిది



నవతెలంగాణ-హత్నూర

రమాబాయి 125వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని గుండ్లమాచునూర్‌లో ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయమొల్లా నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ.. రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేదని కొనియాడారు. పిల్లలను సైతం లెక్కచేయకుండా పిడకలు అమ్మి.. తన సంపాదనను భర్త చదువుల కోసం ఖర్చు చేసిందని గుర్తు చేశారు. గ్రామ ఉపాధ్యక్షులు ఎస్.కృష్ణా, ఎస్.రాజు, ఎస్.నాగరాజు, సాయి, అశోక్, బాల్ రాజ్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా యూత్ ఉపాధ్యక్షులు అఖిల్ మాట్లాడుతూ.. మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే ఆదర్శమయ్యారన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఒక్కొక్క మెట్టు వెనుక రమాబాయి ఉంటుందన్నారు. సభ్యులు రఘు, శ్రీకాంత్, సంతు, అభి, అనిల్, దినేష్, మణి గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.





ఝరాసంగం : భారతజాతి త్యాగాల మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ అని సమతా సైనిక్ దళ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బాలరాజ్ అన్నారు. మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామంలో రమాబాయి అంబేద్కర్ 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన త్యాగాల పునాదుల మీద కడుపుకోతను దిగమింగుకొని తన కడుపున పుట్టిన నలుగురు బిడ్డలు ఒక్కొక్కరు రాలిపోతున్నా.. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ప్రపంచ మేధావిగా తీర్చిదిద్ది దేశానికే మెనుపర్వతముగా అంకితం ఇచ్చిన భారత జాతి మాతృమూర్తి అని కొనియాడారు. సర్పంచ్ రాందాస్, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు మచ్చేందర్, గుండయ్య, రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం జరిగిన గ్రామపంచాయతీ జిల్లా కమిటీ సమావేశానికి సాయిలు హాజరై మాట్లాడారు. గ్రామాన్ని శుభ్రం చేయడంతోపాటు.. అనేక రకాల పనులు చేస్తున్నప్పటికీ వారికి కేవలం రూ.8500 ఇస్తున్నారన్నారు. అది కూడా ఇవ్వకుండా 2,3 నెలల బకాయితో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వేతనాలను ప్రతి నెలా సరైన సమయంలో ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ విధానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి వీడినాడి కనీస వేతనంగా రూ. 26,000 ఇవ్వాలన్నారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, దశరథ్, సిఐటియు నాయకులు బాబురావు గ్రామపంచాయతీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, సంజీవ్, తిరుపతి, చారి రాములు, అశోక్, కిష్టయ్య, నాగయ్య, నిరంజన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ టీమ్‌కు ట్రాక్‌షూట్ అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి అథ్లెటిక్ టీమ్‌కు ఆరో వార్డు కౌన్సిలర్ ఎం.డి సోయబ్ అలీ మంగళవారం ట్రాక్‌షూట్ అందజేశారు. ఈనెల 10 నుంచి 12 వరకు బీహార్‌లోని పాట్నాలో జరిగే నేషనల్ ఇంటర్ డిస్టిక్ మీట్‌కు సంగారెడ్డి నుంచి జిల్లా అథ్లెటిక్స్ టీం వెళ్తున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, 6వ వార్డ్ కౌన్సిలర్ సోయల్ అలీ తనవంతుగా టీం సభ్యులకు ట్రాక్‌షూట్ అందజేశారు.





చికెన్ ధరలు (కే.జీ)

ఫారేటు	- రూ. 91
రిటైల్	- రూ. 113
విత్‌స్కిన్	- రూ. 164
స్కిన్‌లెస్	- రూ. 186

ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి : జడ్జి అనిత

నవతెలంగాణ-నర్సాపూర్



ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కె అనిత అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం, యోగ చేయడంతో పాటు క్రీడలు ఆడాలన్నారు. ఎక్కువ శాతం ఆకుకూరలు తీసుకోవాలని ఆమె సూచించారు .అనంతరం రెడ్డిపల్లి నర్సాపూర్ ఆస్పత్రుల డాక్టర్లు సిబ్బంది పలువురిని పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఎంపీపీ రాఘవేంద్ర,, ఏజీపీ సత్యనారాయణ, న్యాయవాదులు అంజిరెడ్డి ,జఫర్ అలీ, డిప్యూటీ డిఎంహెచ్వో నిర్మల, నర్సాపూర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ మీర్జా, తదితరులు ఉన్నారు.

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

నవతెలంగాణ-చేగుంట



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్‌లో బీసీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని టీడీపీ మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లెందుల రమేశ్ అన్నారు. మంగళవారం చేగుంట విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అంతా పేదలకు అన్యాయం చేసేలా ఉందన్నారు. పేదల సంక్షేమానికి ఓరగపెట్టిందేమీ లేదన్నారు. రూ.90 లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామనడం పేద రైతులను అన్యాయం చేసినట్లేనన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసపూరితంగా ఉందన్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి గత బడ్జెట్లో పెట్టిన నిధులను ఖర్చు చేయలేదని, కొత్తగా భారీ కేటాయింపులు చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో 52% ఉన్న బీసీ కులాలకు బడ్జెట్లో కేవలం రెండు శాతం నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్తారని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-కౌడిపల్లి



మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తునికి ఉన్నత పాఠశాలలో మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయమని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు ధైర్యంతో ముందుకు వచ్చి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

గ్రామ గ్రామాన బీజేపీ సమావేశం నిర్వహించాలి

మెదక్ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రతి గ్రామంలో బీజేపీ సమావేశం నిర్వహించాలని మెదక్ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో మంగళవారం మండల బీజేపీ అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి అధ్యక్షతన బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్ విచ్చేసి దిశా నిర్దేశం చేశారు. మండలంలోని మూడు,నాలుగు బూతులు కలిపి ఒక శక్తి కేంద్రంగా విస్తరించి, సమావేశాలు నిర్వహించాలన్నారు. ఫిబ్రవరి 11 నుంచి 25వ తేది వరకు ప్రతి రోజు ఏదో ఒక శక్తి కేంద్రంలో సమావేశాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు నారాయణ, మల్లంపేట మాజీ ఎంపీటీసీ చింతకుంట చంద్రయ్య, కే. నర్సిములు, శ్రీరామ్ నరేష్, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులు రాజు , బిక్షపతి, మాజీ ఎంపీటీసీ, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి వడ్లభాగేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ గౌస్, జగదీష్, లక్ష్మణ్, రాజు, నర్సింలు, అరుణ్, పెంటయ్య, సాయిబాబా, ఏలియా, దుర్గయ్య , శ్రావణ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినిలకు ప్లేట్లు కాస్మోటిక్ సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-కౌడిపల్లి



మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గిరిజన బాలికల మినీ గురు కులం విద్యార్థినిలకు ఎంపీపీ రాజు నాయక్ ప్లేట్లు, కాస్మోటిక్ సామాగ్రి పంపిణీ చేశారు. ఎంపీపీ రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం గతంలో నగదు ఇచ్చేదని ప్రస్తుతం సామాగ్రి పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత, అమర్ సింగ్, ఎంపీటీసీ శివాంజనేయులు, పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి, వార్డ్ మెంబర్స్ తిరుమలేష్, పాఠశాల సిబ్బంది, శైలజ, శోభారాణి, మాధవి, మారోని కవిత, లలిత విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్మెంట్‌కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అసమాన ప్రతిభను కనబరిచి సాధారణ సైనిక విభాగంలో ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ గణపతి తెలిపారు. ఇటీవల సూర్యాపేటలో నిర్వహించిన సైనిక రిక్రూట్మెంట్ ర్యాలీలో బీకాం ప్రథమ సంవత్సరం విద్యార్థి మర్కంటి నందరాజు, గత సంవత్సరం డిగ్రీ పూర్తి చేసిన పూర్వ బి ఏ విద్యార్థులు మధు, సాయికుమార్‌లు ఒరిస్సా, మహారాష్ట్ర, కర్నాటక రెజిమెంట్లకు శిక్షణార్థం ఎంపికైనట్లుగా సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయం నుంచి ఎంపికైన లేఖలను పొందినట్లు తెలిపారు. అగ్ని వీరులుగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, లెక్చరర్లు కళాశాలలో ఘనంగా సన్మానించారు. రాబోవు తరాలకు ఆదర్శంగా నిలిచిన వీళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు తిరుమల్ రెడ్డి వెంకటేశ్వర్లు, వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమా బాయి జన్మదిన వేడుకలు నిజాంపేట్ ఉప సర్పంచ్ కొమ్మాట బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రమాబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బాబు మాట్లాడుతూ బాబా సాహెబ్ విజయాలకు రమాబాయి కారణమయ్యారని కొనియాడారు. రమాబాయి చిన్నతనంలోనే చదువుకు దూరమయ్యారన్నారు. ఆమె త్యాగం వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జనగామ స్వామి, వార్డు సభ్యులు తిరుపతి, సిద్ధరాంరెడ్డి, బాల్‌సింగ్, రామస్వామి, తిరుమలయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన నీలి వెంకటయ్య, మ్యాకల రాములు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు మంగళవారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. రఘునందన్‌రావు మాట్లాడుతూ భవిష్యత్తులో మృతుల కుటుంబ సభ్యులకు అండగా ఉండి, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కార్తీక్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మంత్రి హరీశ్‌రావ్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. తూప్రాన్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ తూప్రాన్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అలాగే పై చదువులు చదవాలంటే మెదక్ లేదా గజ్వేల్‌కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తూప్రాన్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని మంత్రి తన్నీరు హరీశ్‌రావ్ గతంలో హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ మండల కేంద్రంలోనే డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ సభ్యులు రమేష్, శివాజి, జగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రంగా మారనున్న భగలాముఖి శక్తిపీఠం

- నేటి నుంచి శక్తి పీఠం మహోత్సవాలు
- మహోత్సవాలకు ముస్తాబు
- మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు







నవతెలంగాణ-నర్సాపూర్

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బగలాముఖి దేవాలయంలో భగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. బుధవారం నుంచి భగలాముఖి శక్తి పీఠం పుణ్యక్షేత్రంగా మారునుంది. భగలాముకి శక్తిపీఠంతో శివంపేట గ్రామానికి దేశంలోనే పేరు ప్రఖ్యాతులు పొందనున్నాయి. ఈ దేవాలయాన్ని భగలాముఖి ట్రస్ట్ సభ్యులు ఎంతో శ్రమించి దాతల సహకారంతో 18 నెలల్లోనే దేవాలయాన్ని పూర్తిచేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. భగలాముకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు 8న గణపతి పూజ. గోపూజ. నవగ్రహ. శక్తి హెూమం. జాల దివాసం. 9న ధ్వజ శిఖర స్థాపన. ప్రధాన దేవత హెూమం. శయాది హెూమం. యంత్ర ప్రతిష్ట. దేవతమూర్తుల స్థిరీకరణ... 10న ప్రతిష్ట హెూమం. శయ్యాది వాసం నుంచి దేవతో థాపనం, దేవాలయ ప్రవేశం, మహా నైవేద్యం, పూర్ణహుతి, నిత్య అన్నదానంతో పాటు సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలకు సుమారు 200 మంది వేద పండితులు పాల్గొననున్నారు.

సీఎంతో పాటు పలువురికి ఆహ్వానం

భగలాముకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు రావాలని భగలాముఖి శక్తిపీఠం ట్రస్టు సభ్యులు వెంకటేశ్వర శర్మ, జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్, శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్‌లు స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖుల వద్దకు వెళ్లి మహోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. మూడు రోజులపాటు జరగనున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు వచ్చే ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భగలాముఖి శక్తిపీఠ ట్రస్ట్ సభ్యులు, శివంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే మహోత్సవాల సందర్భంగా భగలాముఖి దేవాలయం విద్యుత్ దీపాలతో ముస్తాబయింది.

వరి పంట సాగుపై రైతులకు అవగాహన







నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

వరి పంటకు వచ్చే తెగుళ్ల వాటి యాజమాన్య పద్ధతిపై రైతులు అవగాహన కలిగి ఉండాలని తూప్రాన్ ఏఈవో సంతోష్ సూచించారు. మంగళవారం తూప్రాన్‌లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరి పంటపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటను ఆశించే మోగి పురుగు నివారణకు వరి నాటిన 15 రోజులలోపు కార్బోఫ్యురాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్4జి గుళికలు 8 కేజీలు వాడాలన్నారు. లేదా క్లోరాంట్రీనిలిప్రోల్ 0.4జి 4 కిలులు వేయాలని తెలిపారు. గుళికలు వేసిన తరువాత పురుగు ఆశించిన లక్షణాలు గమనించాలని తెలిపారు. క్వినాల్ ఫాస్ 2ఎంఎల్ , ప్రొఫెనోఫాస్ 2ఎంఎల్ లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచ్‌కారి చేయాలని సూచించారు.

నవతెలంగాణ-నర్సాపూర్ : వరి పొలాల్లో మురుగునీరు నిలవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఓ శిరీష రైతులకు సూచించారు. మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు, రెడ్డిపల్లి క్లస్టర్‌లో వరి పొలాలను పరిశీలించారు. కొన్ని పొలాలలో అధిక మురుగునీటి, నిలువలను గుర్తించి మురుగునీటి నిల్వలతో సల్ఫయిడ్ ఇంజురీ కనబడుతుందని, అట్టి పొలాలలో మురుగునీటిని కాలువల ద్వారా బయటకు పంపి పొలాన్ని ఎండబెడుతూ ఉండడం వల్ల ఈ సల్ఫైడ్ ఇంజురీని నివారించుకోవాలని రైతులకు సూచించారు. దీని నివారణకు 20 కిలోల యూరియాలో 250 గ్రాముల కార్బన్డిజం, మ్యాన్కోజబ్ పొడి మందును కలిపి చల్లడం వలన ఈ తెగులు నివారించవచ్చని రైతులకు సూచించారు. ఈ పరిశీలనలో ఏఈఓ శిరీష, ఏవో బి. అనిల్ కుమార్ , రైతు ఎర్ల గౌరేష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి : వరిలో తెల్ల తెగుళ్లపై మంగళవారం రైతులకు మండల విస్తీర్ణ అధికారి రాజశేఖర్ అవగాహన కల్పించారు మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో రైతులు యాసంగి వరిలో తెల్ల తెగులు రావడంతో వారి సస్య రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కాండం తొలుచు పురుగు శిక్షణ పోషకాల్లో లక్షణాలు వరి పైరును చూపిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు కొందరు రైతులు పంటను క్షేత్రస్థాయిలో సందర్శించారు. 40 రోజులకు పైరులో కాండం తొలుచు పురుగు నివారణకు కార్ట్ ఫ్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు పిచికారి చేసుకోవాలని రాజశేఖర్ తెలిపారు. రైతులు తగు జాతగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ సంజీవులు, రైతు సమితి కోఆర్డినేటర్ వెంకటేశం రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రోడ్డు రవాణా భద్రత డీఎస్పీ



నవతెలంగాణ- చేగుంట

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు రవాణా భద్రత ఇంచార్జి డీఎస్పీ చంద్రబాను కోరారు. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వేస్, తూప్రాన్ డివిజన్ పోలీస్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఎస్సై ప్రకాష్ గౌడ్ నిర్వహించిన యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండర్ ట్రెనింగ్ కోర్స్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు, ప్రజలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తుల సమాచారాన్ని తక్షణమే 108కు సమాచారం అందించాలన్నారు. తర్వాత 100కు డయల్ చేసి, గాయపడిన వ్యక్తిని రోడ్డు ప్రక్కన ఉంచాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే తోటి వారికి నష్టం కలగకుండా తనను తాను రక్షించుకోవడానికి ఎంతో వీలుంటుందన్నారు. డాక్టర్లు మధుసూదన్, ప్రమోద్‌లు మాట్లాడుతూ గాయపడిన వ్యక్తికి రక్తస్రావం కాకుండా చూడాలని, మొదట ప్రథమ చికిత్స మనమే అందించే విధంగా చూడాలని ఉండాలన్నారు. ఎస్ఐ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలకు లోబడి వాహనాలు నడిపి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 100కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 పోచయ్య, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ వెంకన్న, వెంకటేశం, భాస్కర్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, సునంద ,శారద, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ







నవతెలంగాణ-నర్సాపూర్

టీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన 34 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను. ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, జెడ్పీటీసీ బబ్యా నాయక్, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, మండల పరిషత్ వైస్ చైర్మన్ వెంకట నర్సింగ్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌లు ఉన్నారు.

నవతెలంగాణ-కొల్చారం : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం కొల్చారం గ్రామంలో స్పెషల్ డెవలప్ మెంట్ నిధుల ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల పథకం ప్రకారమే ఆసరా పింఛన్, రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ శ్రీహరి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ రావు, గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, ఆత్మకమిటీ డైరెక్టర్ అంజనేయులు, రవితేజ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీధర్ గుప్తా, దేవన్నగారి శేఖర్, సర్పంచ్ లు మాదవి శ్రీశైలం, గోదావరి, విష్ణువర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, సుజాత రమేష్, ఉమా రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి : మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే స్వగృహంలో 28 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి పేద ప్రజలకు మంచి వరం లాంటిదని ఆయన తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవితా అమర్ సింగ్, గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, మమ్మల్ని సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి పార్టీ అధ్యక్షులు రామాగౌడ్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో విద్యుత్ లైట్లు లేక కార్మికుల ఇబ్బందులు : ఐన్‌టీయూసి అధ్యక్షులు నాగరాజు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి శివారులో టీఎస్ఐఐసి ద్వారా ఏర్పాటు చేసిన పారిశ్రామిక వాడలో రాత్రి సమయంలో విద్యుత్ లైట్లు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఐఎన్‌టీయూసి గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షులు నాగరాజుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం కాళ్లాకల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి శివారులో టీఎస్ఐఐసి ద్వార సుమారు 800 ఎకరాలలో పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. పరిశ్రమలకు కాళ్ళాకల్, ముప్పిరెడ్డిపల్లి, జీడిపల్లి, కూచారం గ్రామల నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పనులకై వస్తున్నారని తెలిపారు. కానీ టీఎస్ఐఐసి అధికారులు నిర్లక్ష్యం మూలంగా పారిశ్రామిక వాడలో విద్యుత్ లైట్లు వేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. ముఖ్యంగా మహిళా కార్మికులు రాత్రి సమయంలో విధుల అనంతరం వెళ్లాలంటే భయాందోళనకు గురౌతున్నారన్నారు. రాత్రి సమయంలో చోరీలు జరిగే అవకాశం ఉందని , ఐలా అధికారి మాధవికి సమాచారం ఇవ్వాలన్నా కార్యాలయంలో అందుబాటులో లేరని, ఫోన్ ద్వార సమాచారం ఇస్తే అధికారులు స్పందించడంలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశ్రామిక వాడలో వెంటనే విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి ఇబ్బందులను తీర్చాలని ఐఎన్‌టీయూసి అధ్యక్షులు నాగరాజుయాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సతీష్‌చారి పాల్గొన్నారు.

సేవాలాల్ వేడుకలకు హాజరు కావాలి



నవతెలంగాణ-చేగుంట : చేగుంటలో ఫిబ్రవరి 15వ తేదీన జరిగే సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌కు మంగళవారం తండా వాసులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం సోమల తండా వాసులు పాల్గొన్నారు.

కంటి వెలుగు డాక్టర్లకు సన్మానం చేసిన సర్పంచ్

నవతెలంగాణ-చేగుంట : మండలం బి కొండాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగును స్థానిక సర్పంచ్ దోశల బాల్ నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం సర్పంచ్ కంటి వెలుగు డాక్టర్లు రవికుమార్, వెంకట్, అలాగే ఏఎన్ఎం లు శమిం, రేణుక, భాగ్యలకు శాలువ కప్పి సన్మానం చేశారు. గ్రామానికి వారు చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూటం నవీన్, ఉప సర్పంచ్ రమేష్, సెక్రటరీ ప్రశాంత్, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



రైతులు ఈకేవైసీ చేసుకోవాలి

నవతెలంగాణ-నిజాంపేట



పీఎం కిసాన్ పథకంలో భాగంగా త్వరలో 13వ విడత నగదు రైతుల ఖాతాలలో జమకానుందని రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ తెలిపారు. ఇంకా ఈకేవైసీ చేసుకొని రైతులు, అదేవిదంగా తమ బ్యాంకు ఖాతా ఆధార్ కార్డ్ లింక్ చేసుకోని రైతులు త్వరగా ప్రక్రియ పూర్తి చేసి పీఎం కిసాన్ 13వ విడత నగదు పొందాలని సూచించారు. రామాయంపేట డివిజన్ (రామాయంపేట, నిజాంపేట్ నార్సింగి, చేగుంట)లో మొత్తం 1156 మందీ రైతులు ఇంకా బ్యాంకు ఖాతాకి తమ ఆధార్ కార్డుని లింక్ చేసుకోలేదు, కావున రైతులు త్వరగా బ్యాంక్‌కు వెళ్లి వారి ఆధార్ కార్డ్‌కు బ్యాంక్ ఖాతాని లింక్ చేసుకోని పి ఎం కిసాన్ 13 విడత నగధు పొందగలరని డివిజన్లోని రైతులందరికి తెలియజేసారు. దీనిలో బాగంగా నిజాంపేట్ మండలంలోని ఏపీజీవీబీ బ్యాంక్‌ను సందర్శించి బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ లేని రైతుల జాబితా వారికి ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ మేనేజర్, ఏఈవోలు పాల్గొన్నారు.

యువజన సంఘానికే భూమిని కేటాయించాలి

తహసీల్దార్‌కు గ్రామస్తుల వినతి పత్రం



నవతెలంగాణ-వెల్దుర్తి : మాసాయిపేట మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి గతంలో నాలుగు ఎకరాలు అదే గ్రామానికి చెందిన యువజన సంఘంకు కేటాయించారు. అదే భూమిని తిరిగి వేరే వాళ్లకు గిఫ్ట్‌గా రాసి ఇవ్వడాన్ని నిరసిస్తూ మంగళవారం మాసాయిపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచి మధుసూదన్ రెడ్డి ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు యాదగిరి మాదిగ, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్, ఉప సర్పంచ్ నాగరాజ్‌లతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం తహసీల్దార్ మాలతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు పుట్టిన ఊరు జన్మనిచ్చిన తల్లితో సమానమని ఎంత ఎదిగిన తల్లిదండ్రులకు కొడుకుగానే మిగులుతారని, ఇదే సూక్తిగా గతంలో ఎమ్మెల్యేగా ఉంటూ పేరు ప్రఖ్యాతలు గల ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతున్న క్రమంలో తనకు సంబంధించిన నాలుగు ఎకరాల భూమిని యువజన సంఘానికి రాయించిన విషయం విధితమే. ఇటీవల అదే భూమిని ఇతరులకు గిఫ్ట్‌గా రాసి ఇవ్వడంలో అంతర్యమేమిని ప్రశ్నించారు. ఇప్పటికైనా యువజన సంఘానికి రాసిచ్చిన భూమిని వారికే ఉండే విధంగా మంచి మనసుతో గ్రామ యువతకు మార్గదర్శకంగా ఉండాలన్నారు లేనిచో మాసాయిపేట నుంచి బయల్దేరి హైదరాబాదులో ఉన్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఇంటి ముందు నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ పాత జిల్లాలో ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా విరామ సమయంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేల కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయని నర్సారెడ్డిని రేవంత్ రెడ్డి అభినందించారు. రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, శివారెడ్డి, నక్క రాములు తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రతి పేదింటి ఆడబిడ్డకు ఉప్పల ఫౌండేషన్ అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, ఫౌండేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని నాగోల్ క్యాంప్ కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చారు. పక్షపాతంతో బాధ పడుతున్న నిరుపేదలైన కవిత, వెంకటేశ్వర్లు కూతురు శ్రీలత వివాహం కోసం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ఫౌండేషన్ కో-చైర్ పర్సన్ ఉప్పల స్వప్న, ఐవీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎన్. సి సంతోష్, ఐవీఎఫ్ యూత్ అధ్యక్షుడు సంపత్, టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహం



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

ఆయిల్ పామ్ పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తుందని దుబ్బాక, మిరుదొడ్డి మండలాల ఉద్యాన శాఖ అధికారి ఆర్.బాలాజీ తెలిపారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట, అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ రైతు వేదికల్లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలో దాదాపు 320 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని చెప్పారు. దీనికి సబ్సిడీ, మార్కెటింగ్ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని, ఆయిల్ పామ్‌తో పాటు అంతర పంటల సాగు చేసుకోవచ్చున్నారు. చిన్న, సన్నకారు రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుకు మొగ్గు చూపాలని కోరారు. అలాగే వరి పంటకు మోగిపురుగు తెగులు సోకిందని దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించామని ఏవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. సర్పంచ్‌లు చింతల పద్మ ప్రభాకర్, పోతనక రాజయ్య, ఎంపీటీసీ సంగెపు శోభ స్వామి, ఆయిల్ పామ్ ఎఫ్‌ఓ ప్రవీణ్, ఏఈఓలు రేణుక, మహేష్, రైతుబంధు సభ్యులున్నారు.కు ప్రోత్సాహం

జెడ్పీ ఎదుట పండితులు బతుకమ్మతో నిరసన



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రపంచ తెలుగు మహా సభల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం జీవో అమలు చేయాలని భాషా పండితుల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జెడ్పీ కార్యాలయం ఎదుట బతుకమ్మలతో వారు నిరసన వ్యక్తం చేసి, డిప్యూటీ సీఈవో సుమతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ పదోన్నతులను ఈ షెడ్యూల్‌లోనే కోర్టు తుది తీర్పు అనుసరించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు శివకుమార్, అబ్దుల్ రవూఫ్, మధుసూదన్ రెడ్డి , ప్రవీణ్ కుమార్, రాజు, శ్రీనివాస్, రమేష్, అమరేంద్ర ప్రసాద్, నరేష్, పర్శ రాములు, గోపాల్, మల్లికార్జున్, సయ్యద్, మంజుల, మాధవి లత, రాణి, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- బీజేపీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట గౌడ్.

నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే అన్ని పథకాలలో కేంద్రం వాటా ఉంటుందని కేంద్ర ప్రభుత్వ పథకాలను మాత్రం ప్రజలకు తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని బీజేపీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రపంచ స్థాయిలో భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎక్కడ కనిపించకుండా రాష్ట్ర ప్రభుత్వ పథకాలే అని చెప్పుకోవడం జరుగుతుందన్నారు. కావున బీజేపీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు విభీషణ్ రెడ్డి, జిల్లా నాయకులు రాజాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కే స్వామి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్, కృష్ణ, సంతోష్ రెడ్డి, బూతు అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, తిరుపతి, కృష్ణ, ఎల్లం, వెంకట్ గౌడ్, బాలమల్లు, సీనియర్ నాయకులు నీల స్వామి, మహేందర్ రెడ్డి, వీరాచారి, మల్లేశం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి వరి నాటులో మొగిపురుగు ఎక్కువగా ఆశిస్తుంది



నవతెలంగాణ-మర్కుక్

యాసంగి వరి నాటులో మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తోందని, రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి తెలిపారు. మర్కుక్ గ్రామంలో రైతుల వరి పంట పొలలాను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నారుమడిలో మోగి పురుగు ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఈనిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయన్నారు. ఆలస్యంగా లేక ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనం కావడం ఈ పురుగు ఆశించడానికి అనుకూలమన్నారు. ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుందని తెలిపారు. కావున రైతు సోదరులు నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8 కిలోలు లేదా క్లోరన్త్రనిలిప్రోల్ 4 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ 6 కిలోలు గులికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్, రైతులు, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, మల్లేశం గౌడ్, ఎల్లం, తదితరులున్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను మండల ఎంపీపీ జాలిగామ లత రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ. మజీద్ పల్లి గ్రామంలోని కోట మైసమ్మ గుడి నుంచి పోచమ్మ గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లత శివరాములు గౌడ్, వార్డు సభ్యులు చంద్రకళ, శంకర్, విజయేంధర్, గ్రామ పంచాయితీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

సర్వేంద్రియాల్లో కళ్లు ప్రధానం

- కంటిచూపు బాగుంటేనే రంగుల ప్రపంచాన్ని చూడగలం



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

సర్వేంద్రియాల్లో కళ్ళు ప్రధానం అన్న పెద్దల మాట అక్షర సత్యమని, కంటి చూపు బాగుంటేనే రంగురంగుల ప్రపంచాన్ని చూడగలమని జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలతలు అన్నారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ శెట్టి సంతోషలక్ష్మి కృష్ణంరాజు, చీకోడు ఎంపీటీసీ లచ్చమ్మగారి రాంరెడ్డితో కలిసి జెడ్పీటీసీ, ఎంపీపీలు ప్రారంభించారు. జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి తన కంటి చూపును పరీక్షించుకున్నారు. అనంతరం జెడ్పీటీసీకి కంటి అద్దాలను ఎంపీపీ అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ సర్కారు నిర్వహిస్తున్న కంటి వెలుగు ఒక బృహత్తరమైన కార్యక్రమమన్నారు. పేద వర్గాల సంక్షేమంలో భాగంగా రాష్ట్రంలోని పేదలెవ్వరూ అంధత్వంతో బాధపడొద్దన్న ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ పరీక్షలు, కంటి అద్దాలు, మందులను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఎంపీటీసీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా అంధత్వాన్ని నివారించడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఖర్చుతో కూడుకున్న పరీక్షల్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ మన స్వగ్రామాలకు వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు, మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. అంధత్వ నిర్మూలన, నాణ్యమైన వైద్యం అందించడానికి సీఎం కేసీఆర్ సర్కారు కృషి చేస్తుందన్నారు. ఆరెపల్లి గ్రామ ప్రజలతో పాటు దుబ్బాక మండలంలోని ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఎంపీడీవో భాస్కర శర్మ, ఏపీఎం దాకయ్య, రామక్కపేట పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డా.హిమబిందు, కంటి వెలుగు క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా.లోకేష్, బీఆర్ఎస్ నాయకుడు చింతల కృష్ణ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశాలు, పలువురు పాల్గొన్నారు.

రైతులకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ-తొగుట

సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెంకట్రావుపేట గ్రామంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలుతో కలిసి మాట్లాడారు. ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమం ప్రతిభింభించిందన్నారు. కార్యక్రమంలో చందా పూర్ సర్పంచ్ బోడ్డు నర్సింలు,నాయకులు బండారు స్వామి గౌడ్,పాత్కుల బాలయ్య,కుర్మ లింగం,క్యాస సంజీవ్,బెజ్జనమైన కనకరాజు,పులి గారి గణేష్,తడ్కమడ్ల జగదీష్, బెజ్జనమైన నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట



రాష్ట్ర బడ్జెట్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువకులకు 90 శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తున్న ట్రైకార్ సంస్థను బలోపేతం చేసేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా రుణాలు వస్తాయని వేలాదిమంది దరఖాస్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి 200 యూనిట్ల వరకు అయినా పెంచకుండా గిరిజనులకు అన్యాయం చేసిందని తెలిపారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుతున్నామని గర్వంగా అసెంబ్లీలో చెప్పిన ప్రభుత్వం ఆ రోజు సెలవు దినంగా ప్రకటించడంలో అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. గిరిజనుల అభివృద్ధి ప్రాధాన్యతల ఆధారంగా నిధుల కేటాయింపులను పెంచాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-గజ్వేల్



గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో మరోసారి విజయం సాధించారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్లో రూ.90 వేలలోపు ఉన్నవారికి మాఫీ జరుగుతుందన్నారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.6,385 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణలో రైతుల రుణాలను మాఫీ చేస్తున్నట్టు చెప్పారు. ప్రతిపక్షాలు ఇప్పటికైనా నోరు మూసుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నవతెలంగాణ- గజ్వేల్



తెలంగాణ బడ్జెట్ మైనార్టీలకు పెద్దపీట వేసిందని యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మార్కెట్ డైరెక్టర్ రూబెన్ అన్నారు. మంగళవారం నవతెలంగాణ తో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లులో మైనార్టీల సంక్షేమం కోసం రూ.2200 కోట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని బీజేపీ సర్కార్ మైనార్టీలను పట్టించుకోవడం లేదని తెలిపారు. వ్యవసాయ రంగానికి సైతం ప్రభుత్వం 8 సంవత్సరాలుగా వెన్నుదన్నుగా నిలుస్తూ రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీతో యువతకు నిరాశ్రాయులను చేసిందని ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు దొంతరవేణీ మహేశ్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బడ్జెట్‌పై మహేశ్ మాట్లాడుతూ యువతకు ఇచ్చిన హామీలను విస్మరించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం యువత‌పై కపటప్రేమను వల్లించడమేనన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా నిరాశపరిచిందన్నారు. సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్



అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని నాచారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చింత శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దేశంలోని బీజేపీ సర్కార్ ముదిరాజులను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ సర్కార్ కోట్ల నిధులు కేటాయించిందని చెప్పారు. కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సొంత స్థలం ఉన్నవారు ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం కోసం బడ్జెట్‌లో రూ.7,890 కోట్లు కేటాయించిందని వివరించారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో క్రీడారంగానికి సముచిత స్థానం కల్పించిందని ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యుడు, మాజీ ఎంపీటీసీ బైరయ్య అన్నారు. 2022-2023లో రూ.81.01 కోట్లు, 2023-2024లో రూ.134.80 కోట్లు క్రీడారంగానికి కేటాయించారన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. క్రీడా రంగానికి ఎక్కువ నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర చైర్మెన్ ఆంజనేయులు గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చిన్నకోడూరు

కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర ఆధ్వర్యంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ కంటి వెలుగు పథకాన్ని మంగళవారం ప్రారంభించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. పది రోజులపాటు గ్రామంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, 18 సంవత్సరాల పైబడిన వారందరూ తప్పకుండా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు వెంకటేశం, గంగాపురం సొసైటీ చైర్మన్ కనకరాజు, అల్లిపురం సొసైటీ చైర్మన్ సదానంద గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ పానుగంటి శారధరమేష్, వైద్యాధికారి సరిత, ఎంపీడీఓ శ్రీనివాస్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గుడుమల్ల రాజలింగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్



కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి పోచయ్య, జెడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్‌లు కోరారు. మంగళవారం సర్పంచ్ దేవుడి లావణ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగును వారు ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా వైద్య పరీక్షలు చేయించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు, మందులను పంపిణీ చేస్తున్నారని, అవసరమైతే ఆపరేషన్ కూడా చేయిస్తుందన్నారు. యువత ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, డాక్టర్ నాగరాజు సూ పర్వైజర్ శ్రీనివాస్, సిబ్బంది కర్ల, గీ తా భవాని, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్




రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వం ఉచితంగా అద్దాలు, మందులను అందజేయడం జరుగుతుందని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా కంటి వెలుగు పథకం ఒకటని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ అందత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్రాల ప్రవీణ్, ఎంపీవో రాజలింగం, డాక్టర్ల బృందం తదితరులున్నారు.



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి రమేష్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డిలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునే విధంగా ప్రజలను చైతన్య పరిచి టార్గెట్లను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల ఎల్లయ్య, కార్యదర్శి స్వాతి, వైద్యాధికారి గౌతమి, ఏఎన్ఎం మంజుల, పాల్గొన్నారు.



శివస్వాములు పడి పూజలో పాల్గొన్న సంజీవ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్



మండలంలోని సంజీవరావ్‌పేట్ గ్రామంలో శివ స్వాములు మంగళవారం నిర్వహించిన పడి పూజలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. కాగా ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో మండలం కాంగ్రెస్ నేత నర్సింలు, మాజీ సర్పంచ్ పండరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవ రెడ్డి, ఆచార్యులు, జ్ఞానేశ్వర్ పాటిల్, రైతు సాధన సమితి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసమే డీసీసీబీ బ్యాంకు సేవలు

నవతెలంగాణ-జోగిపేట



రైతుల కోసమే డీసీసీబీ బ్యాంకు సేవలు అందిస్తున్నదని రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆందోల్ పీఏసీఎస్ ఆవరణలో నాబార్డ్ సౌజన్యంతో నుక్కుడ్ నాటక్ కళాజాత కార్యక్రమాన్ని జోగిపేట డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు పాటల రూపంలో బ్యాంకు సేవలను వివరించారు. మేనేజర్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ అభిషేక్, రమేష్, సీఈవోలు కడల నర్సింలు, ఎఫ్ఎల్సీ బుచ్చయ్య, అంబయ్య శ్రీకాంత్, భరత్, లక్ష్మణ్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పటాన్‌చెరు నుంచి ఏడుపాయల జాతరకు బస్సులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈనెల 17 నుంచి జరిగే ఏడుపాయల జాతరకు పటాన్‌చెరు నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డిపో మేనేజరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే మేలు అన్నారు. ఈనెల 17 నుండి 21 వరకు జాతరకు విస్తృతంగా బస్సులు నడపాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఇతర ప్రవేటు వాహనాల చార్జీలతో పోల్చితే ఆర్టీసీ చార్జీల రేట్లు చౌక అని అన్నారు. ప్రయాణికులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవల్సిందిగా ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

పుల్కల్ డిప్యూటీ తహసీల్దార్‌గా కిరణ్ కుమార్

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా కిరణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన వంశీధర్ బదిలీపై వెళ్లడంతో.. జహీరాబాద్ పట్టణ డిప్యూటీ తాసిల్దార్‌గా పని చేసిన కిరణ్ కుమార్ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని భూ సమస్యలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తానన్నారు. ఎవరికీ కూడా లంచం ఇవ్వొద్దని.. తమ కార్యాలయంలో ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా తనకు చెప్పాలన్నారు.

'హాత్ సే హాత్ జోడో యాత్ర'ను జయప్రదం చేయండి



నవతెలంగాణ-సంగారెడ్డి

రేపు ఇరిగిపల్లి వద్ద జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి మండలాధ్యక్షులు సిహెచ్. బుచ్చి రాములు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరిగిపల్లి వద్ద రేపు ఉదయం 8.30 గంటలకు జరిగే హాత్ సే హాత్ అభియాన్ జోడోలో ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు, యువజన నాయకులు, మహిళా సంఘ సభ్యులు, కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కురుమ సంఘం గ్రామ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హత్నూర



మండలంలోని నవబ్‌పేట్ గ్రామ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. కురుమ సంఘం గ్రామ అధ్యక్షులుగా కోడెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఆర్ శ్రీశైలం కార్యదర్శులుగా ఎల్లయ్య సహాయ కార్యదర్శిగా మల్లేశం కోశాధికారిగా జె. నారాయణ సలహాదారులుగా వై. నారాయణ కార్యనిర్వాహక సభ్యులుగా కోడూరి మల్లేశం, కంకరి మల్లేశం, ఎం సత్యనారాయణ, బీరప్ప, శ్రీశైలం, రంగంపేట ఎల్లమ్మ, శివ లీలలు ఎన్నికయ్యారు. యువత అధ్యక్షులుగా హరిబాబు, ఉపాధ్యక్షులుగా వి. మల్లేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కురుమలకు జీవాలను అందజేస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను అర్హులకే అందేలా కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన కురుమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంతారం పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, ప్రధానోపాధ్యాయులు బాల్ రాజు, ఉపాధ్యాయులు సుజాత, రమేష్, సిఆర్పి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లూరులో వైద్య శిబిరం

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని నల్లూరు గ్రామంలో మంగళవారం సుల్తాన్పూర్‌కు చెందిన ఎస్ఎంటి కంపెనీ వర్గాలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సంబంధిత అంశాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి ప్రక్రియకు ఎస్ఎంటి సుల్తాన్పూర్ పరిశ్రమ వారు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్‌కు, పరిశ్రమ ఎండి ధీరజ్ లాల్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, రాజేష్ బృందం తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన జాగృతి జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని చప్టా (కె) గ్రామం వద్ద మంగళవారం రెండు బైక్‌లు ఢీకొన్నాయి. కాగా అక్కడే ఉన్న భారత జగృతి సంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు అరుణ్ రాజ్ శేరికార్ అంబులెన్స్‌ని పిలిపించి.. స్థానికుల సాయంతో క్షతగాత్రులను ఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జాగ్రత్తలు పాటిస్తేనే ప్రమాదాలు జరగవని అరుణ్ రాజ్ తెలిపారు.



తంగడపల్లిలో నాలుగో రోజు చండీ హెూమం

నవతెలంగాణ-సదాశివాపేట

శ్రీకోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీగురు గంగాధర స్వామి ఆశ్రమం (తంగడపల్లి) 27వ వార్షిక మహెూత్సవంలో భాగంగా నాలుగో రోజైన మంగళవారం అంగరంగ వైభవంగా చండీ హవనం నిర్వహించినట్టు షతస్థల బ్రహ్మ శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి తెలిపారు. గోపూజ మహాగణపతి ఆవాహిత మంటపహారాధన, త్రిశక్తి చండీ హవనం నిర్వహించామన్నారు. రిత్వికులు జంగం మహేష్ స్వామి, జంగం విజయ్ స్వామి, కేదార్నాథ్ స్వామి, ఓంకార్ స్వామి, సతీష్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను తగ్గించే వరకు పోరాటం ఆగదు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలో అడ్డగోలుగా ఆస్తి పన్ను పెంచడాన్ని నిరసిస్తూ.. పన్ను చెల్లింపుదారులతో కలిసి కౌన్సిలర్లు మంగళవారం భారీ ధర్నాను నిర్వహించారు. బొల్లారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రజా ప్రతినిధులతో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక్క బొల్లారం మున్సిపాల్టీలోనే పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గత సంవత్సరం కట్టిన పన్నులపై తిరిగి ఏరియర్స్ పేరిట ఆస్తి పన్ను వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. మధ్యతరగతి ప్రజలపై అధిక పన్ను భారం వేస్తే ఏ విధంగా కడతారని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన పన్నుల భారంతో సామాన్య పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించాలని.. లేని యెడల తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కౌన్సిలర్స్ గోపాలమ్మ చంద్రయ్య, కోప్షన్ సభ్యులు మునీర్, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రమణయ్య, శ్రీధర్ రెడ్డి, భాస్కర్ (మాజీ వార్డ్ సభ్యులు), చంద్రారెడ్డి, వెంకటయ్య, మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్, ఫార్జానా, నరేందర్, లక్కన్, దిగంబర్, బాబు, వంశీ, ఆటో యూనియన్ నాయకులు, పన్ను చెల్లింపుదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలండర్ ఆవిష్కరించిన చంటి రాహుల్ కిరణ్



నవతెలంగాణ-నారాయణఖేడ్

డీఐసీసీఐ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చంటి రాహుల్ కిరణ్ హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం నవతెలంగాణ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవతెలంగాణ పత్రిక అణగారిన వర్గాలఅభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. ప్రజల, కార్మికులు, కర్షకుల, వివిధ సమస్యల పైన అనుదినం జనస్వరం వినిపించడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్, పోతుల బొగుడ మోహన్, సంపత్, ఇస్సా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో పఠన సామర్థ్యం మెరుగు

నవతెలంగాణ-సదాశివాపేట



గ్రంథాలయాలతో పఠన సామర్థ్యం మెరుగుపడుతుందని మండల విద్యాధికారి అంజయ్య అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల ముబారక్ పూర్(ఏ) మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూర్ పాఠశాలలను ఆయన మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం గురించి పరిశీలించారు. పాఠశాలకు ఆనుకొని ఉన్న అంబేద్కర్ గ్రంథాలయాన్ని చక్కగా వినియోగించుకుని విద్యార్థులకు పఠన సామర్థ్యం మెరుగుపరుస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు. అంబేద్కర్ గంథ్రాలయ నిర్వహణకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూర్ పాఠశాల సందర్శించి 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా ప్రత్యేకత నిర్వహించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు జోగప్ప, కిష్టయ్య సిఆర్పిలు రాజేశ్వర్, నాగేష్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సంగారెడ్డి

గుర్తు తెలియని వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంగారెడ్డి పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం (ఈనెల 6న) ఉదయం 8 గంటలకు సంగారెడ్డి పట్టణ బాలాజీ నగర్ మసీదు పక్క వణకుతూ నేలపై పడుకున్న ఓ గుర్తు తెలియని వ్యక్తిని బైక్‌పై వెళ్తున్న మంజీరా నగర్‌కు చెందిన జల్లి రాజ్‌కుమార్ చూసి.. 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అయితే చికిత్స పొందుతున్న అతడు మంగళవారం మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు. కాగా మృతుడి వయస్సు 40 నుంచి 45 ఏండ్ల లోపు ఉంటుందని పోలీసులు తెలిపారు. అతని ఎత్తు 5.6 అడుగులు, చామనఛాయ రంగు, వ్యక్తి పడి పోయినప్పుడు పక్కన ఒక ప్లేట్, గ్లాస్ ఉన్నదన్నారు. చలి తీవ్రత తట్టుకోలేకనో, అనారోగ్య సమస్య వలనో లేదా ఇతర ఏదైనా కారణం చేతనో చనిపోయి ఉండవచ్చునన్నారు. మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామని.. ఎవరైనా గుర్తుపడితే సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

టైలర్స్ కాలనీలో రోడ్లు వేయాలి

నవతెలంగాణ-అమీన్ పూర్



అమీన్పూర్ మున్సిపాలిటీలోని టైలర్స్ కాలనీలో రోడ్లు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాలనీలో పర్యటించి రోడ్ల పరిస్థితి పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనేక ప్రాంతాలలో రోడ్లు సరిగా లేక ఆటో కూడా రాలేని పరిస్థితి ఉందన్నారు. అనేక సందర్భాలలో ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన చెందారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్లు వేయాలన్నారు. వర్షాకాలంలో బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోని వీధిలైట్లు, డ్రైనేజ్ రోడ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కిరణ్ కుమార్, ఫక్రుద్దీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





వ్యవసాయ రంగంలో మహిళలు రాణించాలి

నవ తెలంగాణ - దౌల్తాబాద్

మహిళలు అధునాతన పద్ధతులలో పంటలు పండించి వ్యవసాయ రంగంలో రాణించాలని సెహగల్ ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ పేర్కొన్నారు. సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దౌలతాబాద్, చేగుంట మండలంలోని పలు గ్రామాల్లో మహిళా రైతులతో క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా కె వి కే తునికి (సంగారెడ్డి జిల్లా)ను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా రైతులు చాలా ఆసక్తికరంగా సందర్శన లో పాల్గొన్నారు. అధునాతన పద్ధతులలో పెంచుతున్న పలు రకాల మొక్కలను, కూరగాయల పంటలను పరిశీలించారు. సంతోష్ కుమార్, లారెన్స్ అబ్రహం, కాసిం వలి, సాయి సరన్ దౌల్తాబాద్, చేగుంట, మనోరా బాద్ మహిళా రైతులు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థిని మృతిపై విచారణ జరపాలి

- విద్యార్థిని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియో, కుటుంబలో ఒకరికి ఉద్యోగం, మూడెకరాల భూమి ఇవ్వాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం

నవతెలంగాణ-కల్హేర్



సిర్గాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల అప్గ్రేడ్ కళాశాలలో రెండు అంతస్తుల భవనం పై నుంచి కిందపడి మరణించిన విద్యార్థిని మృతిపై జిల్లా ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియో, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, మూడెకరాల భూమిని ఇవ్వాలన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీఐటీయూ ఖేడ్ ఏరియా కన్వీనర్ చిరంజీవి, సీపీఐ(ఎం) దళిత గిరిజన సంఘాలు నాయకులతో కలిసి మంగళవారం పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతున్న రమావత్ లక్ష్మి అనే విద్యార్థిని మూడ్రోజుల క్రితం రెండు అంతస్తుల భవనం పైనుంచి పడి మృతి చెందిందన్నారు. కాగా సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించిన తర్వాతే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారని.. విద్యార్థినిని తల్లిదండ్రులకు అప్పజెప్పకుండానే సిబ్బంది అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. ఇంత ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ ను అడగగా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే విద్యార్థి మృతికి కారణమైన సిబ్బందిని ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తప్పకుండా జిల్లా ఉన్నత అధికారులతో విచారణ జరిపి విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షంలో పక్షంలో జిల్లా వ్యాప్త ఆందోళన రాస్తారోకోలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, దళిత గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ కార్యక్రమంలో బడ్జెట్ పై అవగాహన



నవతెలంగాణ-సంగారెడ్డి

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి డివిజన్ మండలంలోని పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో ఆత్మ డైరెక్టర్లకు, బ్లాక్ రైతుల సలహాల కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ ఏడిఏ మనోహర్ హాజరై మాట్లాడుతూ.. ఆత్మ కార్యక్రమం, బడ్జెట్ గురించి, ఆత్మ డైరెక్టర్ల పని, విధులు, వారి ప్రాముఖ్యతతో పాటు రబీ పంటపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరిలో వచ్చే మోగి పురుగు నివారణ సంరక్షణ చర్యలను తెలిపారు. ఆత్మ చైర్మెన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ డైరెక్టర్ రైతులకు సహకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను వాటిని సకాలంలో వినియోగించుకొని.. అధికారుల సలహాలు సూచనలు రైతుల వద్దకు తీసుకుపోయేలా డైరెక్టర్లు వారధిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మండల ఏ ఈ ఓలు, ఆత్మ సిబ్బంది, ఆత్మ డైరెక్టర్లు, రైతులు, పాల్గొన్నారు.

కాసాల 12వ వార్డులో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-హత్నూర



సంగారెడ్డి జిల్లా కాసాల 12వ వార్డులో సీసీరోడ్డు పనులను మండల పరిషత్ అధ్యక్షుడు వావిలాల నర్సింహులు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ రాణి రామచంద్ర రెడ్డి, కొబ్బరికాయ కొట్టి పనులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సహాయ సహకారాలతో మంజూరైన రూ.10 లక్షలతో 12వ వార్డులో సీసీరోడ్డు వేస్తున్నామన్నారు. అడగగానే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యువత విభాగ మండల అధ్యక్షుడు కిషోర్, ఎస్ఎంసి చైర్మెన్ బక్క రవి, సత్యనారాయణగౌడ్, మల్లేష్ యాదవ్, రాజ మల్లయ్య, రాజాగౌడ్, మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, శివరామకృష్ణ, గొల్ల కృష్ణ, కార్యదర్శి నవీన్‌రెడ్డి ఉన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ట్రైబెల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రాహుల్ చౌహన్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వాతావరణ మార్పిడితో విద్యార్థులకు జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలతో రావొచ్చనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు చేతుల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, అంటు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎవరికైనా ఒళ్ళు నొప్పులు, జలుబు, దగ్గు, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు వంటి లక్షణాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది ఎంపిహెచ్ఏమెల్ జట్ల భాస్కర్, ఏఎన్ఎం శాంత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం..

నవతెలంగాణ-ఝరాసంగం



ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామంలో జరిగింది. ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మాచ్నూర్ గ్రామానికి చెందిన గడ్డల ఈశ్వరమ్మ (37)ఈనెల 4న ఇంట్లో నుంచి బయటికి వెళ్లి.. తిరిగి రాలేదు. బంధుమిత్రుల దగ్గర వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఆమె కుమారుడు నాగరాజు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ఝరాసంగం పోలీసులను సంప్రదించాలన్నారు.

జిల్లా స్థాయి సీనియర్ క్రికెట్ జట్టు ఎంపిక

నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు సంగారెడ్డి జిల్లా స్థాయి క్రికెట్ జట్టు ఎంపికలను ఈనెల 15,16 తేదీలలో పటాన్‌చెరు టిఎస్పి క్రికెట్ అకాడమీలో ఉదయం 9 గంటల నుంచి ఎంపిక ప్రారంభం అవుతాయని సంగారెడ్డి జిల్లా 9ఎ సైడ్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కే.ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏ.తుకారం, కార్యదర్శి ఎ.జైపాల్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు సీనియర్ కేటగిరి ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ ఫోటోతో రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంపికలో పాల్గొనాలని తెలిపారు. ఈ ఎంపికలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుండి 26 వరకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలో పాల్గొంటారన్నారు. పూర్తి వివరాల కొరకు 8978547442, 8790463842, 9700753335 సెల్ నంబర్లకు సంప్రదించగలరని సూచించారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ జహీరాబాద్



నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని టిపిసిసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఈ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాల నుండి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఈ రోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ వారిచే కోచింగ్ లపై డబ్బులు వృధా చేపిస్తూ నిరుద్యోగులను అయోమయానికి గురిచేసి ఎట్టకేలకు సుమారు 8700 గ్రూప్ పోస్టులకు మొన్న నోటిఫికేషన్లు వేయడం జరిగిందన్నారు. ఈ పోస్టులకు నిరుద్యోగ యువత సుమారు 11 లక్షల వరకు దరఖాస్తులు చేసుకొన్నారని తెలిపారు. ఒక్క పోస్టుకు 126 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు తెలుస్తున్నదన్నారు. ఒక్క అభ్యర్థి దరఖాస్తు చేయాలంటే సుమారు రూ.500, ఖర్చు అవుతున్నదన్నారు. ప్రభుత్వానికి ఈ నిరుద్యోగ యువత సుమారు 55 కోట్ల వరకు చెల్లిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ యూసుఫ్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,సామెల్ తదితరులు ఉన్నారు

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన నారాయణ విద్యార్థి



నవతెలంగాణ-సిద్దిపేట

జాతీయస్థాయి షాట్‌పుట్ పోటీలకు సిద్దిపేట నారాయణ స్కూల్ విద్యార్థి ద్విగుణ్ రెడ్డి ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలలో కూడా శిక్షణ ఇచ్చి వివిధ స్థాయి పోటీలకు హాజరయ్యేలా ప్రోత్సాహాన్ని అందించినట్లు తెలిపారు. డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం చైతన్య రావు, ఆర్ఐ మల్లెరెడ్డిలు విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ సుమన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో ప్రారంభం కానున్న బస్తీ దవాఖాన



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఒకటో వార్డులో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను మంత్రి తన్నీరు హరీష్ రావు త్వరలో ప్రారంభించనున్నారని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఏఈ పృధ్విరాజ్‌తో కలిసి బస్తీ దవాఖానా పనులను కమిషనర్ పరిశీలించారు. ఆయన వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

4వ వార్డులో టోకెన్ల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 4వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమ టోకెన్లను పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, మంత్రి ఓఎస్డీ బాలరాజు, పట్టణ బిఅరెస్ పార్టీ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డిలు ఇంటింటికీ తిరుగుతూ టోకెన్లను పంపిణీ చేసి కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎడ్ల అరవింద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మోహన్ లాల్, అర్చిలు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకారం పట్ల హర్షం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతో పాటు మండలంలోని బస్వాపూర్, తంగళ్ళపల్లి గ్రామాలకు ఆరోగ్య ఉప కేంద్రాల నూతన భవనాల మంజూరుకు కృషి చేసిన మంత్రి హరీశ్ రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌లకు ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలోకి తీసుకొని ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలను మంజూరి చేశారన్నారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్యం, రైతుల శ్రేయస్సుకు ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. రానున్న రోజులలో మండలానికి మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఆమె ఆకాంక్షించారు.

నేడు బద్దిపడగలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని బద్దిపడగ గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు, చూడి కట్టని పశువులకు, ఎదకి రాని పశువులకు చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ పశువైద్య కేంద్రంలో నిర్వహించే ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం దాతర్ పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి బిక్షపతి అనే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధుతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట సర్పంచ్ లక్ష్మణ్ , ఎంపీటీసీ ఆంజనేయులు, రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

సమన్వయ లోపంతో ఉనికిని కోల్పోతున్న కాంగ్రెస్


- కంచుకోట కాస్త కనుమరుగైంది
- ఎవరికి వారే యమునా తీరే
- గ్రూపు రాజకీయాలతో పార్టీకి నష్టం

నవతెలంగాణ-కొల్చారం

నర్సాపూర్ నియోజక వర్గంలోని కొల్చారం మండలం గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకీ కంచుకోటగా ఉండేది. మండల కమిటీ సమన్వయలోపం కారణంగా కాంగ్రెస్ పార్టీ మండలంలో ఉనికిని కోల్పోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు, రోజుకు కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోతూ వచ్చింది. దీనికి ప్రధాన కారణం గ్రూపు రాజకీయాలేనంటూ మండలంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇందిరాగాంధీ హయాంలో నుంచి హస్తం గుర్తు గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో బలంగా నాటుకుపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిస్థితుల కారణంగా రాజకీయ మార్పులు జరిగాయి. నియోజక వర్గం, మండల స్థాయిలో ఉన్న నాయకుల్లో సైతం గ్రూపు తగదాల మూలంగా పార్టీ తీవ్రంగా నష్టపోయింది. నర్సాపూర్ నియోజక వర్గం నుంచి పార్టీ పదవులు పొందిన నేతలు సైతం పార్టీ అభివృద్ధిపై ఏనాడు దృష్టి పెట్టలేదు. దీంతో పార్టీ పరిస్థితి రోజు, రోజుకు దిగజారుతు వచ్చింది. నియోజక వర్గంలో జరిగిన స్థానిక సంస్థలు, సర్పంచ్, ఎన్నికలో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన గెలిచిన అభ్యర్థులు సైతం చాల వరకు అధికార పార్టీలో చేరారు. దీంతో నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జిల్లాల పునర్విభజన వల్ల జిల్లా అధ్యక్ష పదవులు, ఇతర ముఖ్య పదవులు ఆశీస్తున్న నాయకులు, ద్వితీయ శ్రేణి క్యాడర్ పార్టీ అభివృద్ధిని పట్టించుకోలేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ పదవులపై ఉన్న శ్రద్ధ పార్టీని బలోపేతం చేయటంపై లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపట్టి పార్టీని క్షేత్ర స్థాయి నుంచి ప్రగతి పథంలో నడిపించే నాయకునికి మండల బాధ్యతలు అప్పగించాలని పలువురు కోరుతున్నారు.

నేటి నుంచి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు





నవతెలంగాణ-నంగునూరు : నంగునూరులోని తోకల కొండపై వెలిసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు జగత్ కళ్యాణ కర్తయగు సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 10వ తేది వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ కోల రమశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం నంగునూరు విలేకరులతో మాట్లాడుతూ బుధవారం రామాంజనేయ భజన మండలిచే నగర సంకీర్తన, సీతారామచంద్రస్వామి అర్చన, మంగళహారతులు, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. 9వ తేదిన శకటోత్సవం, రామాంజనేయ భజన మండలి బెజ్జంకి బృందంచే ఒగ్గు కథ ఉంటుందన్నారు. 10వ తేదిన సీతారామచంద్ర స్వామి కళ్యాణం, అన్నదానం, ఒగ్గు కథ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, నంగునూరు మండలం చెందిన ప్రజాప్రతినిధులు, భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మైసంపల్లిలో పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని మైసంపల్లి గ్రామంలో మంగళవారం పెద్దమ్మతల్లి కళ్యాణోత్సవాన్ని ముదిరాజ్ కులస్తులు ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లికి బోనాలు, పట్నాలు, పెద్దమ్మ, పెద్దిరాజు వేషాలతో కథ జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ గంధమాల స్వరూప రాజెల్లయ్య, ఉప సర్పంచ్ పిల్లి స్వప్న రవీందర్, ఎంపీటీసీ బెదురు తిరుపతి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిక్కుడు యాదయ్య, నాయకులు దువ్వల మల్లయ్య, రంగు రాజు గౌడ్, ఉల్లి మల్లయ్య, ముదిరాజ్ కులస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

చెల్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ రెండవ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి వార్డు కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. టీయుఎఫ్ఐడీసీ నిధులు రూ.12 లక్షల వ్యయంతో 2వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ పృథ్వీరాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సహకరించాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మంగళవారం మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాచారి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, మండల ఇన్చార్జి జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునవత్ మోహన్ నాయక్, అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి





ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తున్నామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి. మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 8, 16వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో ముందుకు వెళుతున్నామన్నారు. ఇప్పటికే 100 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులు చివరి దశకు వచ్చాయన్నారు. మరో 45 కోట్లు ప్రతిపాదన పంపామని, అవి కూడా త్వరలోనే మంజూరు అవుతాయన్నారు. ఇటీవల మున్సిపల్‌లోని సీసీ రోడ్లకు 23 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులు ద్వారా తొలి దశలో మున్సిపల్‌లో కొన్ని రోడ్లను పూర్తి చేస్తున్నామన్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో తెలంగాణ నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ గజ్వేల్ నియోజక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. అభివృద్ధి చేస్తున్నప్పుడు ప్రతిపక్షాలు స్వాగతించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదా శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, 16 వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, కమిషనర్ విద్యాధర్,,కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

చూపుతోనే ప్రపంచాన్ని చూడవచ్చని, దీని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి. ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఐఓసీ భవనంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు వారికి నాణ్యమైన చికిత్స అందిస్తూనే క్యాంపులోనే మందులు పంపిణీ చేయడం చేస్తున్నామన్నారు. కంటి వెలుగు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కంటివెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్ కార్యదర్శి జాన్ వెస్లీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రూబెన్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నవాజ్ మీరా, రియాజ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాధవనేని రఘునందన్ రావు



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని సూరంపల్లి బహుజన సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రాజేష్ తండ్రి నరసయ్య, మాదే డి సుధా దేవి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బాధిత కుటుంబాలను మంగళవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి అందజేయండి సార్



నవ తెలంగాణ దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనముతో సోమవారం రాత్రి దొమ్మాట వాగులో ప్రమాదాన్ని కారణమై రక్త గాయాలైన విషయం తెలిసిందే. అతడి జేబులో ఉన్న రూ.1070లను 108 వాహన సిబ్బంది పైలెట్ నరసింహులు, భానులు స్థానిక ఏఎస్ఐ సాయిలుకు కుటుంబానికి అందజేయాలని ఇవ్వడం జరిగింది.

హాఫ్ మారథాన్ రన్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఈనెల 12న హుస్నాబాద్ లో పోలీస్ శాఖ, హుస్నాబాద్ రన్నర్స్ ఆధ్వర్యంలో చేపట్టే హాఫ్ మారథన్ రన్నింగ్ ను విజయవంతం చేయాలని హుస్నాబాద్ ఏసిపి సతీష్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. రన్నింగ్ వ్యాయామంతో ఆరోగ్యంగా ఉంటారని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు హాఫ్ మారథన్ రన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. హుస్నాబాద్ లో మూడోసారి చేపట్టే హాఫ్ మారథన్ యువతీ యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, సిద్దిపేట సిపి శ్వేతా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సీఐ ఎర్రల్ల కిరణ్, ఎస్సైలు శ్రీధర్, తాండ్ర వివేక్, నరేందర్ రెడ్డి, రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమ్మిగల్ల రమేష్, ఉపాధ్యక్షులు బోడుమల్ల సంపత్, పి ఈ టి వెంకట నరసయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్ పోటీలకు చిన్నగుండవెల్లి విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

బీహార్ రాష్ట్రం పాట్నాలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు జరగబోయే జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన బయ్యారం ద్విగున్ రెడ్డి ఎంపికయ్యారు. సిద్దిపేట పట్టణంలోని నారాయణ స్కూల్లో చదువుతున్న ద్విగున్ రెడ్డి జాతీయ అథ్లెటిక్స్‌కు ఎంపిక కావడంపై పలువురు సంతోషం వ్యక్తం చేశారు. మంచి ప్రతిభ కనబర్చి సిద్దిపేట పేరు నిలబెట్టాలని కోరారు.

సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఈ నెల 10న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మిరుదొడ్డి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కొండల్ రెడ్డి, ఐలయ్య తెలిపారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి సహకారంతో సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ఆసక్తిగల జట్టు సభ్యులు ఈనెల తొమ్మిది లోపు టీం పేరును నమోదు చేసుకోవాలన్నారు. విన్నర్ జట్టుకు రూ.20 వేలు, రన్నర్ జట్టుకు రూ.పది వేలు, మ్యాన్ ఆఫ్ దిస్ సిరీస్‌కు రూ.3 వేలు ఇస్తామన్నారు.

పాతూరులో కనువిప్పు కళా జాత



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, గంజాయి గుట్కా వంటి మత్తు పదార్థాలకు అమ్మతే చర్యలు తప్పవని గజ్వేల్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ వి.హరిశ్ గౌడ్ అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని పాతూరు గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు,,పోలీసు కాళాబృందం సభ్యులు బాల్ నర్స్, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో కేసీఆర్ జట్టు విజయం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్‌ల ఫోరమ్ మండలాధ్యక్షుడు రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం ధర్మారం వర్సెస్ గజ్వేల్ కేసీఆర్ టీం పోటీ పడగా గజ్వేల్ కేసీఆర్ టీం విజయం సాధించింది. మ్యాన్ ది మ్యాచ్ భగవాన్ రెడ్డికి అందజేశారు. సర్పంచ్‌ల ఫోరమ్ మండలాధ్యక్షుడు రాచర్ల నరేష్ సౌజన్యంతో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహింస్తునందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆత్మ కమిటీ ఛైర్మెన్ గుండ రంగారెడ్డి, అంజిరెడ్డి, మర్కుక్ ఎంపీపీ పాండు, జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం,ధర్మారం సర్పంచ్ రాజు ముదిరాజ్ కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య , నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.